



తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి :04 సంచిక : 352 ఆంధ్ర ప్రదేశ్ సంపాదకులు బి .అనిల్ కుమార్ శుక్రవారం జులై 18 2025

# వల్లభనేని వంశీకి భారీ షాక్ ఇచ్చిన సుప్రీంకోర్టు

### -అక్రమ మైనింగ్ కేసులో వంశీకి ముందస్తు బెయిల్ ఇచ్చిన ఏపీ హైకోర్టు

### -హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేసిన ఏపీ ప్రభుత్వం

### -ప్రభుత్వ వాదనలు వినకుండా బెయిల్ ఇవ్వడాన్ని తప్పుబట్టిన సుప్రీంకోర్టు

వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి సుప్రీంకోర్టులో భారీ ఎదురుదెబ్బ తగిలింది. అక్రమ మైనింగ్ కేసులో వంశీకి ఏపీ హైకోర్టు మంజూరు చేసిన ముందస్తు బెయిల్ ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. హైకోర్టు మంజూరు చేసిన ముందస్తు బెయిల్ ను ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ పిటిషన్ ను జస్టిస్ సతీశ్ శర్మ, జస్టిస్ సంజయ్ కుమార్ ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా అక్రమ మైనింగ్ కేసులో ఏపీ ప్రభుత్వ వాదనలు వినకుండా వంశీకి ముందస్తు బెయిల్ ఇవ్వడాన్ని ధర్మాసనం తప్పుబట్టింది. ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ చేపట్టాలని హైకోర్టును ఆదేశించింది. ఇరువురి వాదనలు విని, మెరిట్స్ ఆధారంగా నిర్ణయం తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. తాము కేసు మెరిట్స్ తో పాటు, పీటీ వారెంట్స్ లోకి వెళ్లడం లేదని తెలిపింది. వారం రోజుల్లో కౌంటర్ దాఖలు చేస్తామని ఏపీ ప్రభుత్వం తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీ సుప్రీంకోర్టుకు తెలిపారు. దీంతో, ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసిన నాలుగు వారాల్లో విచారణ ముగించి తీర్పు ఇవ్వాలని ధర్వాసనం ఆదేశించింది.



# తిరుమలలో ఐఓసీఎల్ గ్యాస్ స్టోరేజి కేంద్రానికి భూమిపూజ

### -తిరుమలలో భారీ గ్యాస్ స్టోరేజి కేంద్రం -ఐఓసీఎల్-టీటీడీ సంయుక్త నిర్మాణం

### -8.13 కోట్ల వ్యయంతో ప్లాంట్ ఏర్పాటు



సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం, కలియుగ వైకుంఠంగా పేరుగాంచిన తిరుమలలో ఐఓసీఎల్ (ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్) గ్యాస్ స్టోరేజి కేంద్రానికి భూమి పూజ జరిగింది. దీనికి సంబంధించిన వివరాలను తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బీఆర్ నాయుడు సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. “టీటీడీ భవిష్యత్ అవసరాల నిమిత్తం తిరుమలలోని ఔటర్ రింగ్ రోడ్డులో 45 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గ్యాస్ స్టోరేజ్ కేంద్ర నిర్మాణానికి బుధవారం భూమిపూజ నిర్వహించాం. గత రెండు దశాబ్దాలుగా ఐఓసీఎల్ సంస్థ ఎల్పీజీని టీటీడీకి నిరంతరాయంగా సరఫరా చేస్తోంది. ఇకపై 30 సంవత్సరాల పాటు ఎల్పీజీ సరఫరాకు టీటీడీ-ఐఓసీఎల్ మధ్య ఒప్పందం కుదిరింది. రూ.8.13 కోట్ల వ్యయంతో 1.86 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్లాంట్ నిర్మాణాన్ని టీటీడీ-ఐఓసీఎల్ సంయుక్తంగా ఆరు నెలల్లో పూర్తి చేయాలని నిర్ణయించాయి. ఈ గ్యాస్‌ను లడ్డూ ప్రసాదాలు, అన్నప్రసాదాల తయారీకి వినియోగిస్తాం. ఐఓసీఎల్ ఇప్పటికే తిరుమల డంపింగ్ యార్డు వద్ద రూ.12.05 కోట్ల వ్యయంతో బయో గ్యాస్ ప్లాంట్ నిర్మాణం చేపట్టింది. ప్రతి రోజు వచ్చే 55 టన్నుల తడి వ్యర్థాలలో 40 టన్నులు ఐఓసీఎల్ ప్లాంటుకు తరలించి రోజుకు 1000 కేజీల బయో గ్యాస్‌ను ఉత్పత్తి చేయనున్నారు. కాగా, నూతనంగా నిర్మితమవుతున్న ప్లాంట్‌లో 45 మెట్రిక్ టన్నుల మౌంటెడ్ స్టోరేజ్ వెసల్స్, 1500 కిలోల వేపరైజర్, అగ్నిమాపక యంత్రాంగం, స్ప్రింక్లర్ వ్యవస్థ, రెండు వాటర్ ట్యాంకులు, డీజిల్ జనరేటర్ సెట్, రిమోట్ ఆపరేటింగ్ వాల్వులు, గ్యాస్ లీకేజ్ అలారం, ట్యాంక్ లారీ డికాంటేషన్ వ్యవస్థ, సీసీటీవీ, జీఎంఎస్, టీఎఫ్ఎంఎస్, ఐఎల్ఎస్‌డీ వంటి అత్యాధునిక భద్రతా పరికరాలు ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సీఈ శ్రీ సత్య నారాయణ, ఈఈ శ్రీ సుబ్రహ్మణ్యం, డీఈ శ్రీ చంద్రశేఖర్, ఇతర టీటీడీ, ఐఓసీఎల్ అధికారులు పాల్గొన్నారు” అని బీఆర్ నాయుడు వివరించారు



# ‘ఆకాశ్ ప్రైమ్’ను విజయవంతంగా పరీక్షించిన భారత సైన్యం

### -లడఖ్ లో ఆకాశ్ ప్రైమ్ ఎయిర్ మిసైల్ ను పరీక్షించిన భారత ఆర్మీ ఎయిర్ డిఫెన్స్

దేశీయంగా అభివృద్ధి చేసిన ఆకాశ్ ప్రైమ్ సర్ఫేస్ టు ఎయిర్ మిసైల్ వ్యవస్థను భారత సైన్యం విజయవంతంగా పరీక్షించింది. నిన్న లడఖ్‌లో సముద్రమట్టానికి 15 వేల అడుగుల ఎత్తులో భారత ఆర్మీ గగనతల లక్ష్యాలను ఛేదించే ఆకాశ్ ప్రైమ్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించింది. క్షిపణిని అభివృద్ధి చేసిన రక్షణ పరిశోధనాభివృద్ధి సంస్థ (డీఆర్డీఓ) సీనియర్ అధికారుల సమక్షంలో ఈ ప్రయోగ పరీక్షలు పూర్తయ్యాయి. దీంతో భారత సైనిక దళాల వైమానిక రక్షణ సామర్థ్యాన్ని పెంపొందించే దిశలో మరో కీలక విజయాన్ని సాధించినట్లు అయింది. గగనతలంలో వేగంగా భిన్న దశల్లో కదిలే రెండు లక్ష్యాలను ఆకాశ్ ప్రైమ్ మిసైల్ అత్యంత ఖచ్చితత్వంతో ఛేదించింది. అననుకూల వాతావరణంలోనూ పూర్తి సమర్థతతో పనిచేసి ఆకాశ్ క్షిపణి తన సత్తా చాటింది. భారత సైన్యంలోని మూడో, నాలుగో ఆకాశ్ రెజిమెంట్లలో ఈ కొత్త ఆకాశ్ ప్రైమ్ క్షిపణులను ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఇది కొత్తగా పరీక్షించబడిన వ్యవస్థ కాదు. ఇంతకు ముందు ఆపరేషన్ సిందూర్ వేళ పాకిస్థాన్ నుంచి దూసుకొచ్చిన డ్రోన్లు, క్షిపణులను ఆ ఆకాశ్ ప్రైమ్ మిసైల్ విజయవంతంగా అడ్డుకుని తన సమర్థతను నిరూపించుకుంది. అధిక ఎత్తు, తక్కువ ఉష్ణోగ్రతలు, తక్కువ వాయు పీడనం లాంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ శత్రు విమానాలను తాకడానికి ఇది అనువుగా ఉంటుంది. కాగా, ఈ ప్రయోగానికి సంబంధించిన చిత్రాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# రాష్ట్ర ప్రజలపై సీఎం నితీశ్ కుమార్ వరాల జల్లు..

### ‘ఉచిత విద్యుత్’ ప్రకటన



బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ గురువారం రాష్ట్రంలోని విద్యుత్ వినియోగదారులకు 125 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును ప్రకటించారు. ఈ ఏడాది చివర్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నందున ఈ ప్రకటన వెలువడింది. ఈ ఏడాది అక్టోబర్ లేదా నవంబర్‌లో ఎన్నికలు జరగవచ్చని సమాచారం. ఈ నేపథ్యంలోనే సీఎం రాష్ట్ర ప్రజలపై వరాల జల్లు కురిపించారు. “మేము ప్రారంభం నుంచి చౌక ధరకే విద్యుత్తును అందిస్తున్నాము. 2025 ఆగస్టు 1 నుంచి, అంటే జులై బిల్లు నుండే, రాష్ట్రంలోని అన్ని గృహ వినియోగదారులు 125 యూనిట్ల వరకు విద్యుత్ కోసం ఎటువంటి డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదు” అని బీహార్ ముఖ్యమంత్రి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ‘ఎక్స్’ (ట్విట్టర్)లో పోస్ట్ చేశారు. ఇక, ఈ ప్రకటన రాష్ట్రంలోని మొత్తం 1 కోటి 67 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూరుస్తుంది. అలాగే గృహ వినియోగదారుల సమ్మతితో ఇంటి పైకప్పులపై లేదా సమీపంలోని బహిరంగ ప్రదేశాలలో సౌర ఫలకాలను ఏర్పాటు చేయాలనే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం గురించి కూడా ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ నిర్ణయం రాబోయే మూడు సంవత్సరాలలో అమలు చేయడం జరుగుతుందని సీఎం నితీశ్ కుమార్ చెప్పారు. కుటిర్ జ్యోతి పథకం కింద అత్యంత పేద కుటుంబాలకు సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి అయ్యే మొత్తం ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది, మిగిలిన వాటికి తగిన సహాయాన్ని అందిస్తుందని ముఖ్యమంత్రి వెల్లడించారు.

టీచర్ ఉద్యోగాల భర్తీపై సీఎం నితీశ్ కీలక ప్రకటన

ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ ఖాళీలను గుర్తించి, ఉపాధ్యాయ నియామక పరీక్ష (%ు=జు%-4)ను వీలైనంత త్వరగా నిర్వహించే ప్రక్రియను ప్రారంభించాలని నితీశ్ కుమార్ బుధవారం విద్యా శాఖ అధికారులను ఆదేశించారు.

“ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఖాళీలను గుర్తించి, %ు=జు%-4 పరీక్షను త్వరగా నిర్వహించే ప్రక్రియను ప్రారంభించాలని విద్యా శాఖకు ఆదేశాలు జారీ చేశాం. ఈ నియామకాల్లో మహిళలకు 35 శాతం రిజర్వేషన్ల ప్రయోజనం బీహార్ నివాసితులకు ఇవ్వబడుతుందని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే స్పష్టం చేసింది” అని సీఎం బుధవారం ‘ఎక్స్’లో పేర్కొన్నారు.

# రైతన్నలకు మంచి చేసే కార్యక్రమం ఎప్పుడూ ప్రత్యేకమే



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హంద్రీ-నీవా సుజల శ్రావంతి (%ఎచీూా%) ఫేజ్-1 కాలువల నీటిని విడుదల చేశారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మల్యాల పంపింగ్ స్టేషన్ వద్ద గురువారం నాడు రెండు మోటార్లను ఆన్ చేసి, శ్రీశైలం బ్యాక్‌వాటర్స్ నుంచి కృష్ణా నది జలాలను రాయలసీమ జిల్లాలకు తరలించే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామనాయుడు, పయ్యావుల కేశవ్, బీసీ జనార్దన్ రెడ్డి, ఎంపీ బైరెడ్డి శబరి తదితరులు పాల్గొన్నారు. దీనిపై సీఎం చంద్రబాబు సోషల్ మీడియాలో హర్షం వ్యక్తం చేశారు. “మనసుకు చాలా సంతోషంగా, సంతృప్తిగా ఉంది. రాయలసీమ ప్రాంతానికి నీళ్లిచ్చి రైతన్నలకు మంచి చేసే కార్యక్రమంలో కలిగే సంతోషం ఎప్పుడూ ప్రత్యేకమే. రాయలసీమకు జీవనాడి హంద్రీనీవా ప్రధాన కాలువ విస్తరణ పనులు శరవేగంగా చేశాం. మొదటి ఫేజ్ పూర్తి చేసి మల్యాల పంపింగ్ స్టేషన్ నుంచి నీటిని విడుదల చేశాం. హంద్రీనీవా ప్రధాన కాలువ సామర్థ్యాన్ని 2200 క్యూసెక్కుల నుంచి 3850 క్యూసెక్కులకు పెంచడం వల్ల సీమ రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుంది. రికార్డు స్థాయిలో ఈ పనులు పూర్తి చేయడంలో భాగస్వాములు అయిన ప్రతి ఒక్కరికీ అభినందనలు, ధన్యవాదాలు. ఇదే స్ఫూర్తితో త్వరలోనే ఫేజ్ 2 పనులు పూర్తి చేద్దాం. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీటిని అందించే ప్రాజెక్టును పూర్తి చేస్తాం. నీళ్లిస్తే రైతులు బంగారం పండిస్తారు. సంపద సృష్టికి మూలమైన జలాన్ని ప్రతి ఎకరాకు అందిచాలనే సంకల్పాన్ని అందరి దీవెనలతో సహకారంతో నేరవేరుస్తాం. రైతన్నల సాగునీటి కష్టాలు తీర్చి వారి జీవన ప్రమాణాలు మెరుగుపరుస్తాం” అని వివరించారు. హంద్రీ-నీవా ఫేజ్-1 కాలువల విస్తరణ పనులు పూర్తయ్యాయి, దీంతో కాలువ సామర్థ్యం 3,850 క్యూసెక్కులకు పెరిగింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా రాయలసీమలోని తాగునీటి, సాగునీటి కష్టాలను తీర్చడానికి 40 టీఎంసీలకు పైగా నీరు అందుబాటులో ఉంది. ఈ నీరు నంద్యాల జిల్లా మల్యాల నుంచి అనంతపురం జిల్లాలోని జీడిపల్లి రిజర్వాయర్ వరకు తరలిస్తారు. గత ఏడాది కాలంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన నిరంతర ప్రయత్నాల ఫలితంగా ఈ లక్ష్యం సాధ్యమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాజెక్ట్ కోసం రూ.3,890 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. వంద రోజుల్లోనే ఈ పనులను పూర్తి చేసిన కూటమి ప్రభుత్వం, రాయలసీమ ప్రజల నీటి నిరీక్షణను ముగించింది. ఈ ప్రాజెక్ట్ రాయలసీమలో సాగు, తాగునీటి సమస్యలను కొంతవరకు పరిష్కరిస్తుందని, రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని సీఎం వ్యాఖ్యానించారు. దీని ద్వారా రాయలసీమలోని గొల్లపల్లి, మరాల, చెర్లోపల్లి రిజర్వాయర్లు నిండనున్నాయి. అలాగే, జీడిపల్లి నీటిని పెన్నా అహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు తరలించేందుకు 15 రోజుల పాటు నీటిని విడుదల చేయనున్నారు. రాయలసీమలో నీటి సమృద్ధికి ఈ ప్రాజెక్ట్ ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని అధికారులు అభిప్రాయపడ్డారు.

# నల్ల జాతి సూరీడు నెల్సన్ మండేలా

## -నేడు నెల్సన్ మండేలా 107వ జయంతి



నల్లజాతి సూర్యుడిగా తెలుగు ప్రజలు అభివర్ణించే నెల్సన్ మండేలా వ్యక్తిత్వం మండే సూర్యునిలా ప్రఖ్యాతి పొందింది. దక్షిణాఫ్రికా రాజకీయ చరిత్రలో ప్రజల అంగీకారంతో ప్రజాస్వామ్యబద్ధంగా అధ్యక్ష పదవికి ఎన్నుకోబడిన తొలి నల్లజాతి నాయకుడు ఆయనే. నల్లజాతీయుల హక్కుల కోసం, స్వేచ్ఛ, సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన ఈ మహనీయుడి జన్మదినాన్ని ప్రపంచం మొత్తం నెల్సన్ మండేలా డేగా ప్రతి సంవత్సరం జూలై 18న జరుపుకుంటుంది.

నోబెల్ శాంతి బహుమతి గ్రహీతగా, భారతదేశం నుంచి భారతరత్న అందుకున్న మండేలా, కేవలం దక్షిణాఫ్రికాకే కాక, ప్రపంచ దేశాలకూ ప్రేరణగా నిలిచిన గొప్ప నాయకుడు. ఆయన జీవితం అనేక మలుపులతో, పోరాటాలతో నిండి ఉంది. మహాత్మా గాంధీని ప్రేరణగా తీసుకున్న ఆయన, అహింసాయుత మార్గాన్ని అనుసరించి ప్రపంచ శాంతికి తనవంతు కృషి చేశారు.

**బాల్యం - విద్యాభ్యాసం**

నెల్సన్ మండేలా తెంబు రాజవంశానికి చెందినవాడు. దక్షిణాఫ్రికాలోని కేప్ ప్రాంతంలో ఆయన 1918 జూలై 18న జన్మించాడు. తండ్రి మూడవ భార్యకు జన్మించిన మండేలాకు తల్లిదండ్రులు "రోలిహ్లాహ్లా" అనే పేరు పెట్టారు. ఏడేళ్ల వయస్సులో పాఠశాల ప్రవేశం చేసిన ఆయనకు ఉపాధ్యాయుడు పలుకే శ్రమగా ఉండటంతో, ప్రసిద్ధ బ్రిటిష్ నావికాదళ నాయకుడు హొరేషియో నెల్సన్ పేరిట నెల్సన్ అని నామకరణం చేశారు.

తండ్రి తొమ్మిదేళ్ల వయస్సులో మరణించడంతో, మండేలా విద్యాభ్యాసం కొనసాగిస్తూ 1937లో ఫోర్ట్ బ్యూఫోర్ట్‌లోని హీల్డ్‌టౌన్ కళాశాలలో చేరాడు. బాక్సింగ్, రన్నింగ్ లాంటి క్రీడలపై ఆసక్తి ఉన్నప్పటికీ, సమాజంలో జరుగుతున్న వివక్షత కారణంగా అవి కొనసాగలేదు.

మెట్రిక్యులేషన్ తరువాత %బీ.ఏ%. చదువు ప్రారంభించిన ఆయన, రాజకీయాలలో చురుకుగా పాల్గొనడంతో విశ్వవిద్యాలయం నుండి తొలగించబడ్డాడు. పెళ్లి విషయంలో ఒత్తిడి రావడంతో జొహన్నెస్‌బర్గ్‌కు వెళ్ళిపోయి అక్కడ చిన్న ఉద్యోగాలు చేశాడు. ఆ తరువాత దూరవిద్య ద్వారా %బీ.ఏ%. పూర్తి చేశాడు. అనంతరం విట్‌వాటర్స్‌రాండ్ విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్రం చదివాడు. అక్కడే జాతి వివక్షతకు వ్యతిరేకంగా పోరాడే వ్యక్తుల పరిచయం ఆయనకు జరిగింది.

**రాజకీయ అనుబంధం**

1948లో దక్షిణాఫ్రికా నేషనలిస్ట్ పార్టీ అధికారంలోకి రాగానే, నల్లవారు%-%తెల్లవారిగా ప్రజలను వర్గీకరించే విధానం అమలు చేయడం ప్రారంభమైంది. మండేలా తన స్నేహితులతో కలిసి అఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ (%ఏఎన్‌సీ%) కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ పేద నల్లజాతి ప్రజలకు ఉచిత న్యాయసహాయం అందించారు.

ఆయన గాంధీజీ మాదిరిగా శాంతియుత మార్గంలో పోరాటం ప్రారంభించారు. కానీ ప్రభుత్వ నీలవేళ్లు మారకపోవడంతో, అసహనం పెరిగింది. 1961లో ఆయన సాయుధ విభాగాన్ని ఏర్పాటు చేసి, ప్రభుత్వ సైనిక స్థావరాలపై దాడులకు శ్రీకారం చుట్టారు. జాతి వివక్షతను అంతమొందించేందుకు గెరిల్లా పోరాటాలకు కూడా సిద్ధమయ్యారు. ఈ కారణంగా అనేక చనిపోయారు.

**జైలు జీవితం**

1962 ఆగస్టులో మండేలా అరెస్ట్‌య్యాడు. అక్టోబర్‌లో అయిదేళ్ల శిక్ష విధించబడింది. 1964లో న్యాయస్థానంలో "నాకు ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, సమానత్వం ఉన్న సమాజమే ప్రియమైనది. దాని కోసం నేను జీవిస్తాను, అవసరమైతే చనిపోతాను" అని ఆయన గర్వంగా ప్రకటించారు.

ఆపై ఆయనకు జీవితకాల శిక్ష విధించబడింది. 27 సంవత్సరాల జైలు జీవితం గడిపిన ఆయన18 సంవత్సరాలు రొబెన్ దీవిలో గడిపాడు. అల్ప స్థాయి ఖైదీగా నన్ను మానసిక, శారీరకంగా కుదిపేందుకు, లైమ్స్టోన్ ఖనిలో పనిచేయించటం వంటి కఠిన శిక్షలు విధించారు. చివరకు 1990లో ఆయన విడుదలయ్యారు.

**చివరి సంవత్సరాలు...**

జూలై 2001లో మండేలాకు ప్రొస్టేట్ క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది. రెడియేషన్ చికిత్స అనంతరం, 2004లో ఆయన పబ్లిక్ జీవితానికి విరమిస్తున్నట్టు ప్రకటించారు. అయినా పూర్తిగా ప్రజల నుండి దూరంగా కాలేదు.

2013 డిసెంబర్ 5న జోహానెస్‌బర్గ్‌లో శ్వాస సంబంధిత సమస్యలతో కన్నుమూశారు. ఆయన మరణంతో ఒక శతాబ్దపు గొప్ప నాయకుడు, మానవ హక్కుల పోరాట యోధుడు విడిచిపెట్టి వెళ్లాడు. కానీ ఆయన జీవితం, పటిమ, ప్రజాస్వామ్యానికి చేసిన త్యాగం, ప్రపంచ శాంతి కోసం అందించిన కృషి ఎప్పటికీ నిలిచి ఉంటుంది.

జయంతి సందర్భంగా...

నేడు నెల్సన్ మండేలా 107వ జయంతిని పురస్కరించుకొని, ఆయన త్యాగాలను, ఉద్యమాన్ని, నాయకత్వాన్ని స్మరించుకుందాం




# ఆర్టీసీ బస్టాండులో ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించండి

## -తాండూరు పట్టణంలోని బస్ డిపో మేనేజర్ సురేష్ బాబు

## -వినతి పత్రం అందజేసిన పట్టణ బిజెపి నాయకులు

అక్షర విజేత, తాండూరు



తాండూరు ఆర్టీసీ బస్ డిపో బస్టాండ్ లో సౌకర్యాలు కరువయ్యాయి. దీంతో ప్రయాణకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాండూర్ బిజెపి నాయకులు పట్టణ అధ్యక్షులు నగరం మల్లేశం ఆధ్వర్యంలో గురువారం తాండూర్ ఆర్టీసీ బస్టాండ్ లో మౌలిక సదుపాయాలు కల్పించండి

ఆర్టీసీ డిఎం కు వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా రాత్రి వేళలో విద్యుత్ దీపాలు లేక ప్రయాణికులు, మూత్రశాలలు నిర్వహణ లేకపోవడం, మంచినీటి సదుపాయము అదేవిధంగా ఆటో జీప్ రవాణా సౌకర్యాల కోసం స్థలాని కేటాయించడం వాటిపై చర్యలు తీసుకుంటామని వారు తెలపడం జరిగింది. అదేవిధంగా రానున్న శ్రావణమాసం సందర్భంగా హిందువులకు ప్రత్యేక పూజల నిమిత్తము పుణ్యక్షేత్రాలకు బస్సుల నియమించాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్ కార్యదర్శి బంటారం భద్రాచలం తాండూర్ బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు దోమ కృష్ణ కందనెల్లి సంగమేశ్వర్ పట్టణ ప్రధాన కార్యదర్శి అంతారం కిరణ్, మంతటి రాజు జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు బండారి శ్రీకాంత్ బబ్లు తదితరులు పాల్గొనడం జరిగింది.



# మృతుడి కుటుంబానికి రెండు లక్షల చెక్కు అందజేత

అక్షర విజేత, శ్రీశైలం:

శ్రీశైలం మండలంలో పోతుల పాండు ఆనారోగ్యం వలన మృతి చెందారు. పోతుల పాండు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్యాంకులో ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజనలో చేరి వున్నారు. ఈ పథకం ద్వారా ఆయన నామినీ ఐనటువంటి భార్య వరలక్ష్మి కి రెండు లక్షల రూపాయలు భీమా మంజూరు కావడంతో మృతుడి భార్య వరలక్ష్మి కి గురువారం రెండు లక్షల రూపాయల చెక్కును బ్యాంక్ మేనేజర్ తెలుగు భగవాన్ అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకులో ఖాతా కలిగినటువంటి ప్రతి ఒక్కరూ తప్పని సరిగా భీమా పథకాలలో(ప్రీమియం సం"నకు %=ం%. 436/-మరియు %=ం%. 20/- మాత్రమే) నమోదు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజరు ఎస్. వరలింగ ప్రసాద్, క్యాషియర్ పుల్లయ్య, మరియు హరి కిషోర్ ఇంకా చంద్ర కాంత్ పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన వీఆర్వో హరిత

అక్షర విజేత మంత్రాలయం

కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం 52బసాపురం గ్రామ వీఆర్వో గా పని చేస్తున్న హారిత ఇటీవల జరిగిన బదిలీల్లో డోన్ మండలం కొత్తపల్లి కి బదిలీ కావడం జరిగింది. ఈ మేరకు గురువారం మండల పరిధిలోని రాంపురం గ్రామంలో ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి ఇన్ని రోజుల పాటు అన్ని రకాల సహాయ సహకారాలు అందించినందుకు శాలువ కప్పి పూలమాలలు వేసి సన్మానించి స్వీట్ బాక్స్ అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ మండల అధ్యక్షులు జి. భీమారెడ్డి ఉన్నారు.

# శ్రీవారి సన్నిధిలో కేంద్ర మంత్రి

అక్షరవిజేత, ద్వారకాతిరుమల :



ఏలూరు జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రివర్యులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మరియు గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు గురువారం నాడు సందర్శించారు ఆలయానికి విచ్చేసిన ఆయనకు అధికారులు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికి ఆలయ ప్రదక్షణ అనంతరం ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ అర్చకులు పండితులు ఆయనకు వేద ఆశీర్వచనం తీర్థప్రసాదాలు అందజేశారు ఆలయ అనువంశిక ధర్మకర్త నివృత రావు ,ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి శ్రీవారి జ్ఞాపిక అందజేశారు.

# ధ్వంసం అయిన గురు రాఘవేంద్ర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును మరమ్మతులను పున ప్రారంభించాలని సీఎం కి లేఖ ద్వారా విన్నవించిన మంత్రాలయం ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి

అక్షర విజేత మంత్రాలయం



గత ఏడాది గురు రాఘవేంద్ర ప్రాజెక్ట్ బసలదొడ్డి పేస్ 1,2 లో గుర్తుతెలియని దుండగులు చేత నాశనమైన ప్రాజెక్ట్ సామాగ్రిని మరమ్మతులు చేసి రైతులను ఆదుకోవాలని ఈరోజు నంద్యాల జిల్లా హంద్రీనివా నీటిని విడుదల చేయడానికి విచ్చేసిన మాన్య సీఎం చంద్రబాబునాయుడు కి తన లేటర్ ప్యాడ్ ద్వారా విన్నవించిన మంత్రాలయం తెదేపా ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి.. ఆ విషయానికి సీఎం. సానుకూలంగా స్పందించి త్వరలోనే ఆ సామాగ్రిని బాగుచేయంచే బాధ్యత తీస్కుంటా అని తెలియచేయడం జరిగింది.

# అర్హులైన వారందరికి ప్రభుత్వ పథకాలు..



అక్షర విజేత మాడుగుల

అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పరిపాలన సాగిస్తోందని మాడుగుల నియోజవర్గ శాసనసభ్యుడు బండారు సత్యనారాయణమూర్తి. పిలుపునిచ్చారు గురువారం మండలంలో వీరనారాయణం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పలు ఇళ్లకీ వెళ్లి ప్రభుత్వ ప్రవేశపెడుతున్న పథకాలను వారికి వివరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా. ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దేరు జలాశయం చైర్మన్ అద్దెపల్లి. జగ్గారావు. మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు.గ్రామ సర్పంచ్ యల్లపు కొండప్పారావు.సహకార సంఘం అధ్యక్షుడు పతి వాడ వరహాలు నాయుడు. తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కేంద్రంలోని వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించిన ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవి జగనేశ్వర్ రెడ్డి



అక్షర విజేత ఎమ్మిగనూరు

అనారోగ్యంతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎమ్మిగనూరు నియోజకవర్గంలో గోనెగండ్ల మండలం కులుమాల గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త రంగస్వామి తో పాటు మెడికవర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నందవరం మండలం పెద్దకోతిలి గ్రామానికి చెందిన సత్యారెడ్డి తల్లి ని ఎమ్మెల్యే పరామర్శించారు. అనంతరం కర్నూల్ కామినేని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గోనెగండ్ల మాజీ సర్పంచ్ రంగముని ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పార్టీ తరపున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు

# గ్రామ దేవత శ్రీ గంగానమ్మ తల్లి అమ్మవారికి ఆషాడం సారే.

అక్షర విజేత ద్వారకాతిరుమల

ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల గ్రామంలో తూర్పు వీధిలో వెలిసియున్న గ్రామ దేవత గంగానమ్మ తల్లి కి గ్రామస్తులు గురువారం నాడు ఆషాడం సారే తీసుకుని శ్రీ వెంకటేశ్వర స్వామి పాదుకా మండపం దగ్గర నుండి ఊరేగింపుగా సన్నాయి మేళాలతో అంగరంగ వైభవంగా అధిక సంఖ్యలో మహిళలందరూ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో సారే వివిధ రకాల చీరలు ,స్వీట్లు, పండ్లు తీసుకుని వచ్చి అమ్మవారికి సమర్పించారు గంగానమ్మ తల్లి కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు అనంతరం అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



# ప్రజాస్వామ్యంలో అధికారులు ఎటువైపు?

ప్రజాస్వామ్య భారత దేశంలో అధికారులు ఎవరి కొరకు పని చేస్తున్నారని ప్రజలు నిలదీస్తున్నారు. 9 ఆగస్టు 2024 రోజున ఒంటెల సుమ, ఒంటెల సత్యనారాయణ రెడ్డి, మహిళలు, పోలీసులు వారి అనుచరులు మూకుమ్మడిగా రమాదేవి ఇంటిపై దాడి చేసి హతమార్చే ప్రయత్నం చేశారు. ఇంట్లో బీభత్సాన్ని సృష్టించి ఇంటి ఆవరణంలోనూ వస్తువులను ధ్వంసం చేసి, ఇంట్లో ఉన్న చెట్లను కొట్టేస్తూ, వీడియోలు తీస్తూ, ఇంటి హద్దులను చేరిపి వేశారు. ఇంట్లో విలువైన వస్తువులను పత్రాలు తీసుకెళ్లారు. వీటన్నింటికీ ప్రధాన కారణం గతంలో వారు నిబంధనలకు వ్యతిరేకంగా సెప్టెంబర్ 2022 సంవత్సరంలో గుండ్ల హనుమాన్ ఆలయం పక్కన భారీ పేలుళ్లకు పాల్పడ్డారు ఆ విషయమై అనేక మందితో పాటు రమాదేవి కుటుంబ సభ్యులు కూడా సాక్ష్యాన్ని పోలీసులు, రెవెన్యూ, మునిసిపల్ అధికారులు రికార్డు చేశారు. ఎస్పీ రెసిడెన్సి సిసి ఫుటేజ్ లను సేకరించినారు. పోలీసులు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సంబంధిత శాఖల అధికారులు ఆయా ప్రాంతాన్ని అనేకసార్లు పరిశీలించి వివరాలు సేకరించారు. కేసులు వెనక్కి తీసుకోవాలనీ లేదంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరిస్తూ ఇంటిపై దౌర్జన్యం చేస్తూ ఆక్రమణ చేస్తూ అక్రమ నిర్మాణాలు చేస్తూ కూల్చుతూ బెదిరిస్తూ తీవ్రంగా దూషిస్తూ వేధింపులు కొనసాగిస్తున్నారు. వాటన్నింటిపై ఎప్పటికప్పుడు సంబంధిత శాఖల అధికారులతో పాటు జిల్లా కలెక్టర్ పోలీసు అధికారులతో పాటు రాష్ట్రస్థాయి అధికారులు, గవర్నర్కు పలుమార్లు ఫిర్యాదు చేసినారు. వాటన్నింటిపై నివేదికలతో పాటు ఆర్టిఐ దరఖాస్తులు చేయడం జరిగింది. అనేక ఆధారాలను సేకరించిన అధికారులు రాజకీయ నాయకులు భూమాఫియ ఒత్తిడి వల్ల ఎలాంటి చర్యలు చేపట్టకుండా వారికి సహకరించారు. పై విషయాలన్నింటినీ మానవ హక్కుల సంఘాలు, న్యాయవాదులు, ప్రజా సంఘాలు నిజ నిర్ధారణకు వచ్చి బహిరంగంగా అధికారులను ప్రశ్నించినప్పటికి ఎలాంటి చర్యలు తీసుకోకపోగా సమాజానికి ఎలాంటి సందేశం ఇచ్చారో ప్రజలు గమనిస్తున్నారు. ఇప్పటికైనా బాధితులకు న్యాయం చేసి చేట్టరీత్య చర్యలు తీసుకోవాలని పలువురు పలు సంఘాలు కోరుచున్నాయి. పరిశీలనలో అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయి. రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి విన్నవించగా దానిపై నివేదిక ఇవ్వాలని రాష్ట్ర లీగల్ సర్వీస్ ద్వారా జిల్లా పోలీసు అధికారులు కోరిన ఎలాంటి నివేదిక నేటికీ ఇవ్వలేదు. మేధావులు సామాజికవేత్తలు అన్ని వర్గాల ప్రజలు అధికారుల తీరును తప్పుపడుతున్నారు.



ఇప్పటికైనా అధికారులు నిజాయితీగా లీగల్ సర్వీస్ ద్వారా హైకోర్టు కోరిన నివేదికలు ఇస్తూ తమ నిజాయితీని నిరూపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# వల్లూరు గ్రామానికి పలువురు వైసీపీ నేతలు టిడిపిలో చేరిక...

అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం జననేత్రి యనమల దివ్య ఏడాది సుపరిపాలన జనం చూసారు.రాజకీయ వివక్షత చూపకుండా యనమల దివ్య సుపరిపాలనకు ఆకర్షితులవుతున్న వైఎస్సార్ కాంగ్రెస్ శ్రేణులు అభివృద్ధి ప్రదాయిని వెంట నడిచేందుకు క్యూ కడుతున్నారు ప్రజా సంక్షేమమే పరమావధిగా పని చేస్తున్న యనమల దివ్య నాయకత్వంలో పని చేసేందుకు స్వచ్ఛంధంగా ముందుకు వస్తున్నారు.తాజాగా వల్లూరు గ్రామానికి చెందిన వైసీపీ శ్రేణులు గంపగుత్తుగా యనమల దివ్య కు జై కొట్టారు.పుష్కర ఎత్తిపోతల పధకం వైస్ చైర్మన్ కుర్రా వెంకటరమణ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో వైకాపా నేతలు ఎమ్మెల్యే సమక్షంలో టీడీపీలోచేరారు.సీనియర్ నేత యనమల రాజేష్ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు టీడీపీలో చేరికలను స్వాగతించారు ఇవాళ టీడీపీలో చేరిన వారిలో కుర్రా ప్రకాశరావు,



సత్తిబాబు, నాగేశ్వరరావు,రమణ,మణియ్య, రాజా, కొత్తూరు సత్యనారాయణ, సత్తెయ్య,మణేరావు, దొరబాబు, నారాయణరావు, రాజు బాబు, పామర్తి వెంకట్రావు, రేలంగి జోగారావు, సత్యనారాయణ, గంగిశెట్టి రాము, చంటి బాబు, పెదకాపు సురేష్, తాతారావు,శివ మణిరావు,ఒడిపల్లి కృష్ణ,మైలిపల్లి ఈశ్వరరావు,పిరాధి దుర్గ, ఉన్నారు వీరిని మండల టిడిపి అధ్యక్షుడు చింతంనీడి అబ్బాయి అభినందించారు.ఈకార్యక్రమంలో దాసరి ఈశ్వరరావు,కొత్తూరి బుజ్జి గరికిన అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# బొద్దవరం,,టి.జే.నగరం గ్రామాలలో డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ దివ్య..



అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కూటమి పాలనలో సంక్షేమ ఫలాలతో ఆర్థిక భరోసా లభించిన జనం...ఉప్పొంగిన ఉత్సాహంతో జనసంద్రమైంది.సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మేము సైతం అంటూ సంక్షేమ పథకాల లబ్దిదారులు కేరింతలతో కోనలో ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో జన ప్రవాహంతో సాగింది.కోటనందూరు మండలంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జనహోరు నడుమ సాగింది.సీనియర్ నేత గాడి రాజబాబు ఆధ్వర్యంలో మరో సీనియర్ నేత యనమల రాజేష్ తో కలిసి ఎమ్మెల్యే యనమల దివ్య కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వివరించేందకు ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో పాల్గొన్నారు . బొద్దవరం వచ్చిన ప్రభుత్వ విఫ్ యనమల దివ్య కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.అడుగడుగునా నీరాజనాలు పట్టారు.సీనియర్ నేత యనమల రాజేష్ తో కలిసి ఇంటింటికి వెళ్ళిన ప్రభుత్వ విఫ్ యనమల తమ ప్రభుత్వ తొలి ఏడాదిలో అమలు చేసిన పథకాలను వివరిస్తూ రానున్న రోజుల్లో అమలు పరిచే పథకాలను వివరించారు.ఈకార్యక్రమంలో బొద్దవరం నాయకులు గెడ్డం కొండయ్య నాయుడు నందిక దేవత,ఆరుగోలు నాని,ఎల్లపు వెంకట రమణ,ఆడారి వెంకట రమణ,ఎల్లపు చిన్నబ్బాయి,పొలమరశెట్టి నాగేశ్వరరావు,వేగి నూకరాజు ఆరుగోలు లోవరాజు,దాడి మరిణి బాబు,ఎల్లపు బుజ్జి, మార్కెట్ కమిటీ చైర్మన్ అంకంరెడ్డి రమేష్ సొసైటీ అధ్యక్షుడు పెనుమచ్చ నాగేశ్వరరావు,పెంటకోట భాస్కర సత్యనారాయణ, వెలగా వెంకట కృష్ణారావు,బైలపూడి శ్రీరామ్మూర్తి,షేక్ నవాబు జానీ,గాది రాము,బోడపాటి సత్యనారాయణ అంకరెడ్డి బుల్లి బాబు, రుత్తల శ్రీనివాస్,ఎల్ ఎస్ ఎన్ మూర్తి, చింతకాయల రవి,వాసం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు అంతకు ముందు తాటిపాకలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విఫ్ యనమల దివ్య హాజరైయ్యారు.సీనియర్ నేతలు యనమల రాజేష్,గాడి రాజబాబు, అంకంరెడ్డి రమేష్ పెంటకోట భాస్కర సత్యనారాయణ,వెలగా వెంకట కృష్ణారావు లతో కలిసి ఇంటింటికి వెళ్ళిన యనమల దివ్య మహిళలతో మాట్లాడారు.కూటమిప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ జనరంజకంగా ఉన్నాయని బాబు ష్యూరిటీతో పేదల బతుకుల్లో వెలుగు నింపాయని తమ సంతోషాన్ని ఎమ్మెల్యే యనమల దివ్యతో కలిసి పంచుకున్నారు.ఈకార్యక్రమంలోసుర్ల అప్పలనాయుడు,సుర్ల రాంబాబు,పైల సూరిబాబు,సుర్ల నాని,సుర్ల నాగేశ్వరరావు,తుమ్మి నాగబాబు,సుర్ల సతీష్ సుర్ల రాజా,సుర్ల సురేష్,సుర్ల రాము,సుర్ల రమేష్ పాల్గొన్నారు





# వీరనారాయణం సొసైటీ అధ్యక్షుడిగా వరహాలనాయుడు.

అక్షర విజేత మాడుగుల
మాడుగుల మండలంలో వీరనారాయణం వ్యవసాయ సహకార సంఘం చైర్ పర్సన్ గా పతివాడ వరహాల నాయుడు. గురువారం బాధ్యతలు స్వీకరించారు ఇటీవలే కూటమి ప్రభుత్వం సహకార సంఘాలకు చైర్ పర్సన్ లు నియమించిన విషయం తెలిసిందే ఈ నేపథ్యంలో. చింతలూరు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు పతివాడ వరహాల నాయుడును చైర్ పర్సన్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ సందర్భంగా నియోజకవర్గ శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి సమక్షంలో వరహాలు నాయుడు భాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే సంఘ చైర్ పర్సన్ వరాహాల నాయుడు ను అభినందించింది. ఘనంగా సత్కరించారు. అలాగే రాకోటి చిన్నోడు. దాడి కనకప్పారావు. డైరెక్టర్లు గా భాద్యతలు స్వీరకరించారు.ఈ కార్యక్రమం లొ పెద్దేరు జలాశయం చైర్మన్ అద్దేపల్లి జగ్గారావు. మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు. బీజేపీ మండలధ్యక్షులు మెలిపాక స్వామి. జనసేన మండల అధ్యక్ష కార్యదర్శులు గట్రెడ్డి శివాజీ. దాసరి అచ్యుతరావు. గ్రామ సర్పంచులు వడ్డాది చారుమతి దేవి. యల్లపు కొండప్పారావు. మరియు వివిధ సహకార సంఘాల చైర్ పర్సన్లు ఉండూరు దేముడు. నందారపు సన్యాసిరావు.కొట్నాల త్రి నాదరరావు తో పాటు కూటమి నాయకులు ఏడువాక గంగరాజు. యన్నంశెట్టి కొండలరావు. మెలిపాక లింగన్న. గత్తుం సంజీవిరావు. సహకార సంఘ సీఈఓ తూరు బిల్లి సత్యనారాయణ. తదితరులు పాల్గొన్నారు.

# షేక్ సైదా(బరంపురం సైదా)కుపార్థివ దేహానికి నివాళులర్పించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్





అక్షర విజేత కనపర్రు
నాదెండ్ల మండలం కనపర్రు పంచాయతీ శివారు మైనంపాడు గ్రామ సీనియర్ నాయకులు ( బరంపురం సైదా) ఈరోజు వేకువజామున స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకొని వారి స్వగృహం వద్ద ఉన్న వారి పార్థివ దేహానికి నివాళులర్పించి, వారి కుమారుడు జానీ భాష ని ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ..లి ఈ కార్యక్రమంలో వారితో కనపర్రు గ్రామ సర్పంచ్ పెరుమళ్ళ వెంకటేశ్వర్లు మాలే నరసయ్య, జయ ప్రకాష్ పచ్చ కోటేశ్వరరావు మాలే వెంకటస్వామి ప్రతాప్ తదితరులు ఉన్నారు.

# 1200 ఓటర్లు దాటిన పోలింగ్ స్టేషన్ల పరిధిలో నూతనంగా పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు



అక్షర విజేత చిలకలూరిపేట
చిలకలూరిపేట నియోజకవర్గంలో ఇప్పటివరకూ మొత్తం 242 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. గత ఎన్నికల సమయంలో 239 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ఎన్నికల అనంతరం ఎన్నికల సంఘం వారు తీసుకున్న చర్యల మేరకు 1500 ఓటర్లు పైబడి ఉన్న పోలింగ్ కేంద్రాలు స్థానంలో కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది.పట్టణ పరిధిలో 3 పోలింగ్ కేంద్రాలలో 1500 ఓటర్లు పైబడి ఉన్న కారణంగా నూతనంగా 3 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిన కారణంగా, ప్రస్తుతం 242 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. అయితే ఇటీవల ఎన్నికల సంఘం వారు తీసుకున్న చర్యలలో భాగంగా 1200 ఓటర్లు పైబడిన పోలింగ్ కేంద్రాలలో సైతం నూతనంగా పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలన్న మార్గదర్శకాల మేరకు పట్టణంలో 27 పోలింగ్ కేంద్రాలు, చిలకలూరిపేట రూరల్ మండలం పరిధిలో 4 పోలింగ్ కేంద్రాలు, నాదెండ్ల మండలం పరిధిలో 3 పోలింగ్ కేంద్రాలు నూతనంగా ఏర్పాటు చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం వారు ప్రతి నెల జరిపే రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశంలో సదరు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు గురించి చర్చ జరిగింది. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులుమాట్లాడుతూ, ఓటర్లు సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నూతన పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. నూతనంగా ఏర్పాటు చేసే పోలింగ్ కేంద్రాల జాబితాను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అధికారులు అందజేయడం జరిగింది.ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ ప్రతినిధులు మురకొండ మల్లిబాబు,అజహరుద్దీన్, వై సి పి నుండి విడదల శ్రీనివాసరావు, కాంగ్రెస్ నుండి యమ్ రాధా కృష్ణ, జనసేన నుండి కోట సాంబ,సుభాని, నవతరం నుండి రావు సుబ్రమణ్యం తదితరులు పాల్గొనగా,అధికారులు ఈఆర్ ఓ రమేష్, ఎ ఈ ఆర్ ఓ లు పేట పురపాలక సంఘం కమీషనర్ పతి శ్రీ హరిబాబు,చిలకలూరిపేట తహసీల్దారు హుస్సేన్, నాదెండ్ల తహసీల్దారు చంద్ర శేఖర్, యడ్లపాడు తహసీల్దారు విజయ శ్రీ తదితరులు పాల్గొనడం జరిగింది.

# కార్మికుల సంక్షేమమే కూటమి లక్ష్యం

### కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల బాజ్జి



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: భవననిర్మాణ కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, త్వరలో వెల్ఫేర్ బోర్డు ద్వారా కార్మిక సంక్షేమానికి తగు చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జీ) హామీ ఇచ్చారు. రాష్ట్ర భవననిర్మాణ కార్మిక సంఘం ఎఐటియుసి రాష్ట్ర నాయకత్వ బృందం తాడేపల్లిగూడెంలో వలవల బాబ్జీ తో భేటీ అయ్యింది. భవన నిర్మాణ కార్మిక సమస్యలను ఆయనకు వివరించింది. ఈ సందర్భంగా కార్మికసమస్యల పరిష్కారంపై ఆయన సానుకూలంగా స్పందించారు. భవన మరియు ఇతర నిర్మాణ కార్మికసంఘం ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు పుప్పాల సత్యనారాయణ ( బుజ్జి) , ప్రధాన కార్యదర్శి పడాల రమణ, ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్, యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్, యూనియన్ జిల్లా అధ్యక్షుడు బొల్లాడ నాగరాజు, కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ, జిల్లా నాయకులు మెండెం జేమ్స్, కోడె సాయి బాలాజీ, ఏరియా కమిటీ గౌరవాధ్యక్షుడు బోడపాటి నాగేశ్వరరావు, ఏరియా కమిటీ కార్యదర్శి అత్తిలిబాబీ, చల్లా శ్రీనివాస్ తదితరులు వలవల బాబ్జీ ని కలిసిన వారిలో ఉన్నారు.

ఎఐటియుసి నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో భవననిర్మాణ రంగం అన్నివిధాలా కుదేలైపోయిందని, కార్మికులు తీవ్ర అవస్తలు పడ్డారని , అందుకే అత్యధిక కార్మికులు కూటమి గెలుపు కోసం కృషి చేశారని బాబ్జీ దృష్టికి తీసుకువచ్చారు.

ఎన్నికల ముందు కూటమి ఇచ్చిన హామీ మేరకు వెల్ఫేర్ బోర్డును క్రియాశీలం చేసి రాష్ట్రంలో పెండింగులో ఉన్న 46 వేల క్లెయిమ్ లను వెంటనే పరిష్కరించాలని పుప్పాల సత్యనారాయణ బుజ్జి, పడాల రమణ విజ్ఞప్తి చేశారు.

వెల్ఫేర్ బోర్డులో కార్మికుల నమోదు ప్రక్రియను సులభతరం చేయాలని , గ్రామ , వార్డు సచివాలయాల్లో నమోదు చేయాలని వారు కోరారు. కార్మికులు ప్రమాదంలో గాయపడి ఎముకలు విరిగిన కేసుల్లో సిమెంట్ కట్లు కట్టి ఇంటికి పంపించి వేస్తారని, అలాంటి సందర్భాల్లో ఆస్పత్రిలో ఐదు రోజులు ఉండాలన్న నియమాన్ని సవరించాలని , ఆస్పత్రిలో ఉన్నకాలంలో కార్మికులకు ఇచ్చే భృతిని ఐదు వందల రూపాయలకు పెంచాలని వారు విజ్ఞప్తి చేశారు.రిటైరైన భవననిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారా పింఛను ఇవ్వాలని కోరారు.

ఆ మేరకు ఒక వినతిపత్రాన్ని బాబ్జీ కి అందచేశారు.

దానిపై వలవల బాబ్జీ మాట్లాడుతూ కార్మిక సమస్యలపై తనకు అవగాహన ఉన్నదని, ఇప్పటికే బోర్డు సమావేశంలో పలు సమస్యల గురించి వివరంగా చర్చించామని , వాటి పరిష్కారం గురించి గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకువెళ్ళి త్వరలో తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తొలుత యూనియన్ నాయకులు వెల్ఫేర్ బోర్డు చైర్మన్ గా నియమితులైన వలవల బాబ్జీ ని పుష్పగుచ్ఛం, శాలువాలతో సత్కరించారు.

# ప్రకృతిని పరిరక్షిద్దాం అనే అంశంతో పాటు,
# నారాయణ పాఠశాలవిద్యార్థుల క్యాబినెట్ ప్రమాణ స్వీకారం





అక్షర విజేత చిలకలూరిపేట

నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల, చిలకలూరిపేట బ్రాంచ్ లో ప్రకృతిని పరిరక్షిద్దాం అనే అంశంతో పాటు, పాఠశాల విద్యార్థుల క్యాబినెట్ ప్రమాణ స్వీకారం ఎంతో ఘనంగా నిర్వహించబడింది. కార్యక్రమం ప్రార్థనతో ప్రారంభమై విద్యార్థుల స్వాగత నృత్యంతో అందరినీ ఆకట్టుకుంది. పర్యావరణ పరిరక్షణ పై అవగాహన పెంపొందించేందుకు విద్యార్థులు స్కిట్లు, పాటలు, ప్రసంగాలు వేదికపై ప్రదర్శించి అందరికీ సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా విద్యార్థి క్యాబినెట్ ప్రమాణస్వీకారం జరిగింది. నూతనంగా ఎన్నికైన విద్యార్థి నాయకులకు ప్రధానోపాధ్యాయులు కే శేషగిరిరావు చేత ప్రమాణ స్వీకారం చేయడం జరిగినది. ఆయన విద్యార్థులను బాధ్యతతో, క్రమశిక్షణతో నాయకత్వం ప్రదర్శించమని సూచనలను సలహాలను అందించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరి బాబు ముఖ్య అతిథిగా హాజరై పాఠశాల అందిస్తున్న పర్యావరణ చైతన్యం మరియు న్యాయకత్వ అభివృద్ధిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం లక్ష్మణ రెడ్డి , జెడ్ సి ఓ భద్ర రెడ్డి జెడ్ సి ఓ గౌస్య మేడం, ఏవో స్వామి, వైస్ ప్రిన్సిపాల్ అవినాష్ మరియు నాగవర్ధిని మేడం విద్యార్థినీ విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగినది. ఆర్ ఎస్ టి మేడం శ్రీ ని మేడం కూడా ఈ కార్యక్రమానికి హాజరై విద్యార్థులను అభినందించి పర్యావరణ పరిరక్షణలో చురుగ్గా పాల్గొనాలని ప్రేరేపించారు. ఎంతో ఉత్సాహంగా సాగిన ఈ కార్యక్రమం జాతీయ గీతంతో ముగిసినది.

# పేట గవర్నమెంట్ హాస్పిటల్ ప్రారంభించింది నా హయాంలోనే

**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త విడదల రజని ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం**



అక్షర విజేత చిలకలూరిపేట

కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు చేస్తున్న మోసాలను ప్రజలకు తెలియజేయాలని బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చిలకలూరిపేట పట్టణంలోని మాజీమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త విడదల రజని ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పల్నాడు జిల్లాలోని మోదుగుల వేణుగోపాల్, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గజ్జల భార్గవ్ రెడ్డి, నాగార్జున యాదవ్ ముఖ్య నాయకులతో రజిని తన నివాసం దగ్గర బహిరంగ సభ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రజిని మాట్లాడుతూ సూపర్ సిక్స్ అనేక వాగ్దానాలు ఇచ్చి చంద్రబాబు ప్రజలను మోసం చేశాడన్నారు. ప్రతి విద్యార్థికి తల్లికి వందనమని కొంతమందికే ఇచ్చి తల్లుల ఉసురు పోసుకున్నారని తెలిపారు. 2014 -2019 వరకు చంద్రబాబు ఎన్ని మోసాలు చేశాడో రాష్ట్ర ప్రజలు అన్ని చూస్తూనే ఉన్నారన్నారు. అవినీతి ముఖ్యమంత్రి చంద్రబాబు అడుగుజాడల్లోని అవినీతికి బ్రాండ్ అంబాసిడర్ ముద్ర వేసుకున్న ఘనాపాటి ప్రత్తిపాటి అని చిలకలూరిపేట ప్రజానీకానికి ప్రత్యేకంగా చెప్పనవసరలేదన్నారు. ఆరోగ్య శాఖ మంత్రిగా నేను ఉన్నప్పుడు చిలకలూరిపేట గవర్నమెంట్ హాస్పిటల్ ప్రారంభించింది నా హయాంలోనే అని రజని గుర్తు చేశారు. కానీ ఇప్పుడున్న ఎమ్మెల్యే అన్నీ నేనే చేశానని ప్రజలను మభ్యపెడుతూ అవినీతి పాలనను కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలో సుపరిపాలన కాదు నడుస్తుందని రెడ్బుక్ పాలన అని రజిని స్పష్టత చేశారు. ఇటీవల ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలోనే కొంతమంది కూటమి నాయకులే అక్రమంగా గ్రావెల్ రవాణా చేస్తున్నారని అడ్డుకున్నారు. జగనన్న హయాంలో చెప్పిన మ్యానిఫెస్టోని తూచా తప్పకుండా అమలు చేసింది జగన్మోహన్ రెడ్డి ఒక్కరే అని తెలిపారు. జగనన్న హయాంలో ఎప్పుడైనా పొగాకు రైతులు రోడ్డెక్కార ఏ వ్యవస్థ అయినా దెబ్బతిన్నట్టు ప్రజలు అసహనం వ్యక్తం చేయలేదని తెలిపారు. ఈరోజు ప్రత్తిపాటి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో పేకాట, మైనింగ్, రేషన్ మాఫియాలు అన్నీ కూడా ఎమ్మెల్యే కనుసనల్లోని విచ్చలవిడిగా జరుగుతున్నాయని రజిని తెలిపారు. రేపు రాబోయేది వైసీపీ ప్రభుత్వము కార్యకర్తల ప్రభుత్వమని రజనీ స్పష్టత చేశారు.



# కేజీ బి వి పోతవరం విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన సదస్సు

అక్షర విజేత పోతవరం

చిలకలూరిపేట రూరల్ :కె.జి. బి.వి పోతవరం నందు సియులైన సమగ్ర శిక్ష సేంట్ పి యమ్ యు కో- ఆర్లి నేటర్ కె .పి వెంకట సుబ్బయ్య , మరియు ఏల్నాడు జిల్లా జి సీ డీ ఓ డీ .రేవతి పదవ తరగతి విద్యార్జునిల తల్లిదండ్రులతో కార్యక్రమం ఏర్పాటు చేసి బత్తిడి లేని విద్య అభ్యసించుటకు తల్లిదండ్రుల పాత్ర మరియు, ఉపాధ్యాయు పాత్ర. పిల్లలతో వారు అవలంభించ వలసిన అంశాలు, సున్నిత మైన విషయాల్లో వారి యొక్క పాత్ర మరియు కెరీర్ గైడెన్స్ గురించి అవగాహ సదస్సు ఏర్పాటు చేశానా చేసి కాన్సిలింగ్ ఇచ్చారు.ఈ క్వాశ్రమంలో భాగంగా ప్రిన్సిపల్ , ఉపాధ్యాయులు కౌన్సిలర్ సి.వెవ్. ఫరీంద్ర కుమ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడండి

### -మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు





అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని అందుకోసం అందరూ మొక్కలు నాటాలని తాడేపల్లిగూడెం పురపాలక సంఘ కమిషనర్ ఏసుబాబు పిలుపునిచ్చారు. శశి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇంజనీరింగ్, శశి ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వన సంరక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. హౌసింగ్ బోర్డు కాలనీ గణేష్ ఆలయం నుంచి శశి కాలేజ్ రహదారి వరకు ఇరువైపులా 1500 మొక్కలు నాటారు. ఈ మొక్కలను శశి ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ మేక నరేంద్ర కృష్ణ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి జగదీష్, శశి గ్రూప్ సంస్థల చైర్మన్ బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణ, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మహమ్మద్ ఇస్మాయిల్ పాల్గొన్నారు.

# యువజన సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పెద్దుల్లపల్లి ప్రభాకర్



అక్షరవిజేత,బద్వేల్/నెల్లూరు బ్యూరో : గురువారం ఒంగోలు లో జరిగిన అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర సమితి సమావేశంలో పెద్దుల్లపల్లి ప్రభాకర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. అయన మాట్లాడుతూ.... రాష్ట్రములో నిరుద్యోగ సమస్యలు మరియు హక్కులకోసం యువజన సమాఖ్య నిరంతర పోరాటాలు చేస్తుందని, రాష్ట్రము లో ఖలీగా ఉన్న 2లక్షల 50 వేల ఉద్యోగాల భర్తీ మరియు ఉద్యోగ జాబ్ క్యాలెండరు మరియు తొలగించిన వాలంటీర్ ఉద్యోగాలను కొనసాగించాలని రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులను సమీకరించి ఉద్యమం చేస్తుందని అదేవిధంగా కడప జిల్లా లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన స్కిల్ సెన్స్ సర్వే ద్వారా 6లక్షల పైగా నిరుద్యోగులను గుర్తించారని కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడం ద్వారా 1లక్ష 25 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరియు జిల్లాలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడం ద్వారా కొంతవరకు నిరుద్యోగులకు బాసటగా గా ఉంటుందని కడప జిల్లా నిరుద్యోగుల అకాంక్ష అయిన ఉక్కు పరిశ్రమ పనులు ప్రారంభించాలని అయన డిమాండ్ చేసారు

### నూతన వధూవరులు జ్యోత్స్న - శరత్ బాబు లను ఆశీర్వదించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్



అక్షర విజేత ఆది ఆంధ్ర కాలనీ

చిలకలూరిపేట పట్టణంలోని ఆది ఆంధ్ర కాలనీ వాస్తవ్యులు ప్రతిపాటి కోటేశ్వరరావు (మార్కు ) కుమార్తె వివాహం చిలకలూరిపేట పట్టణంలోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు జరుగుచుండగా, ఆ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులు జ్యోత్స్న - శరత్ బాబు లను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేసిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్‌లి



# ఎస్ఆర్ఎం యూనివర్సిటీ లో జరగనున్న గ్రీన్ హైడ్రోజన్ - 2025 సమ్మిట్ ఏర్పాట్లు పరిశీలన







అక్షర విజేత మంగళగిరి:
మంగళగిరి మండలం నీరుకొండ గ్రామంలో ఎస్ ఆర్ ఎం యూనివర్శిటీ ఏ.పి.జె. అబ్దుల్ కలాం ఆడిటోరియంలో ఈ నెల 18 వ తేదిన జరిగే గ్రీన్ హైడ్రోజన్ %-% 2025 సమ్మిట్ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొననున్న నేపథ్యంలో అందుకు సంబంధించి ఏర్పాట్లను గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ ఎస్పీ సతీష్ కుమార్, సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ , తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా తో కలసి పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యుల కార్యక్రమానికి సంబంధించి సభా స్థలి ఏర్పాట్లు, సీటింగ్ , పీఏ సిస్టమ్ ఏర్పాట్లు , మీడియా గ్యాలరీ ఏర్పాట్లను పరిశీలించారు. యూనివర్శిటీ 3 వ అంతస్తులో రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యార్థులతో నిర్వహించే ముఖాముఖి కార్యక్రమానికి సంబంధించి సౌండ్ సిస్టమ్ ఏర్పాట్లను పరిశీలించి సూచనలు చేశారు. అనంతరం యూనివర్శిటీ అడ్మినిస్ట్రేషన్ బ్లాక్ ను పరిశీలించారు. యూనివర్శిటీ అధికారులను సమన్వయం చేసుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఎస్ ఆర్ ఎం యూనివర్శిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొ.డి.నారాయణ రావు , ప్రొ.వైస్ ఛాన్సలర్ ప్రొ.సతీష్ కుమార్, రిజిస్ట్రార్ డా.ప్రేమ్ కుమార్, డైరెక్టర్ సి ఎల్ ఎం అనూప్ సింగ్ సూర్య , ప్రోగ్రాం కన్వీనర్ డా.ఎం.పార్థసారథి , మేనేజర్ కమ్యూనికేషన్ ( పీ ఆర్ ఓ ) జి. వేణుగోపాల్ , అడిషనల్ ఎస్పీ (ఇంటిలిజెన్స్ ) ఖాదర్ భాష , మంగళగిరి తహసిల్దార్ కే. దినేష్ రాఘవేంద్ర, డి ఎస్ ఓ చంద్ర ముని , డి యం అండ్ హెచ్ ఓ డా. విజయలక్ష్మి తదితర అధికారులు పాల్గొన్నారు.

# రాయలసీమలో ఫ్యాక్షన్ బారినపడి సర్వం కోల్పోయిన బోయ నరసింహులు కుటుంబం

**ప్రత్యర్థుల చేతుల్లో బోయ నరసింహులు సహా ముగ్గురి కిరాతక హత్య**

**కుటుంబ సభ్యులను ఉండవల్లి నివాసానికి పిలిపించుకుని మాట్లాడిన మంత్రి నారా లోకేష్**

**కుటుంబానికి అండగా ఉంటానని హామీ**

అక్షర విజేత ఉండవల్లిః
రాయలసీమలో ఫ్యాక్షన్ బారినపడి నష్టపోయిన కుటుంబాలను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఉండవల్లి నివాసానికి పిలుపించుకుని మాట్లాడారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా ధర్మవరం నియోజకవర్గం కామిరెడ్డిపల్లికి చెందిన దాసరి నరసింహులు టీడీపీలో మొదటి నుంచి క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. దీంతో ప్రత్యర్థులు దారికాచి 2011లో ద్విచక్రవాహనంపై వెళ్తున్న బోయ నరసింహులు సహా అతని కుమారుడు, కుమార్తెను దారుణంగా హత్య చేయడం సంచలనం సృష్టించింది. ఫ్యాక్షన్ బారిన పడి బోయ నరసింహులు కుటుంబం ఎంతో నష్టపోయింది. అప్పట్లో పార్టీ అధినేత చంద్రబాబు ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఇప్పుడు మృతుడి కుటుంబ సభ్యులను ఉండవల్లి నివాసానికి ఆహ్వానించిన మంత్రి నారా లోకేష్.. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అన్ని విధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు.



**మృత్యుంజయ చిన్నారిని ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్**

ఆనాటి ఫ్యాక్షన్ హత్యా ఘటనలో రెండు నిలల చిన్నారి మృత్యుంజయుడిగా బయటపడ్డాడు. సదరు బాలుడిని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆప్యాయంగా పలకరించారు. చదువు వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకుని ఉన్నతస్థాయికి వెళ్లాలని, తాను కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఉండవల్లి నివాసానికి పిలుపించుకుని తమ యోగక్షేమాలు వాకబు చేయడం పట్ల బోయ నరసింహులు కుటుంబసభ్యులు మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# మున్సిపల్ కార్మికులకు జీతాలు పెంచుతారా? లేదా!

**జీవో ప్రకారం జీతాలు పెంచకుంటే... పోరాటం ఉధృతం.**

**కే. ఉమామహేశ్వరరావు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.**

**జీవో నెంబర్ 36 ప్రకారం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు జీతాలు పెంచాలి.- సిఐటియు డిమాండ్.**







అక్షర విజేత తాడేపల్లి రూరల్
మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం జీతాలు పెంచాలని, ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ఉమామహేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, కొలనుకొండ జాతీయ రహదారి వద్ద గురువారం మున్సిపల్ ఇంజనీరింగ్, పారిశుద్ధ్య కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ, ఏపీ మున్సిపల్ కమిషనర్ రాష్ట్ర కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నాకు పిలుపునిచ్చిన నేపథ్యంలో మున్సిపల్ ఇంజనీరింగ్, పారిశుద్ధ్య కార్మికులు మండే ఎండ ను సైతం లెక్క చేయకుండా, వేలాదిగా తరలివచ్చారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నాను అడ్డుకునేందుకు పోలీసులు భారీ సంఖ్యలో జాతీయ రహదారి వద్ద మోహరించారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని, జీవో నెంబర్ 36 ప్రకారం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు జీతాలు పెంచాలని, మున్సిపల్ కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని పెద్ద ఎత్తున కార్మికులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఏడాది కాలంగా ఎన్నికలకు ముందు మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అనేక ఆందోళనలు, ప్రదర్శనలు, ధర్నాలు చేసినప్పటికీ ముఖ్యమంత్రి, సంబంధిత మున్సిపల్ శాఖ మంత్రి మున్సిపల్ కార్మికుల సమస్యను పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన మండిపడ్డారు. 11 వేల సంతకాల సేకరణతో, 7000 పోస్ట్ కార్డుల వినతులతో రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించుకున్న సమస్యలు పరిష్కారం చేయలేదన్నారు. రెక్కలు ముక్కలు చేసుకుని, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పరిసరాలను, వీధులను శుభ్రం చేస్తూ సేవ చేస్తున్న మున్సిపల్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా పెడచెవిన పెట్టిన నేపథ్యంలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు సమ్మె బాట పట్టాల్సి వచ్చిందన్నారు. సంక్షేమ పథకాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన ప్రకటనలో మున్సిపల్ కార్మికుల ప్రస్తావనలేదని ఆయన మండిపడ్డారు. పట్టణ ప్రాంతాలలో 12000, గ్రామీణ ప్రాంతాలలో పదివేలకు పైబడి వేతనాలు పొందుతున్నారని నెపంతో మున్సిపల్ ఇంజనీరింగ్, పారిశుద్ధ్య కార్మికులకు సంక్షేమ పథకాలు కోత విధించడం అన్యాయమని ఆయన అన్నారు. మున్సిపల్ కార్మికులు సమ్మె చేయడానికి రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ఆయన ఎద్దేవ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మున్సిపల్ కార్మికుల సమస్యలపై సానుకూలంగా ఉన్నారని సమస్యలను పరిష్కరించకుండా దాటవేశారన్నారు. మున్సిపల్ కార్మికుల గత సమ్మె సందర్భంగా రిటైర్మెంట్ బెనిఫిట్స్, దహన సంస్కారాలకు 15 వేల రూపాయల నుండి 20వేల రూపాయల వరకు పెంపు, ఎక్స్గ్రేషియా 5 లక్షల నుండి ఏడు లక్షల రూపాయలు పెంపు తదితర సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదని ఆయన అన్నారు. తల్లికి వందనం పథకం ఏ ఒక్క మున్సిపల్ ఇంజనీరింగ్, పారిశుద్ధ్య కార్మికుల బిడ్డలకు ఇవ్వకపోవడం అన్యాయం అన్నారు. వెంటనే జీవో నెంబర్ 36 ప్రకారం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు 21 వేల రూపాయల నుండి 24 వేల రూపాయలు పెంచాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, సిఐటియు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందన్నారు. జీవో ప్రకారం జీతాలు ఇవ్వకుంటే మున్సిపల్ కార్మికుల న్యాయమైన పోరాటం ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం రాష్ట్ర కన్వీనర్ బి. ముత్యాలరావు, కో కన్వీనర్ ఎస్ జ్యోతి బస్,రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి జాన్ బాబు, కె శ్రీనివాసరావు, షేక్ సిలర్, పూనే పల్లి శ్రీనివాసరావు, నాగేంద్ర, ఏ టి ఎం నాగరాజు, ఆర్ వేణు, వెంకట్రావ్, మల్లిఖార్జున రావు, సుబ్బారాయిడు, యన్ బాబు రావు, తాడేపల్లి పట్టణ సి ఐ టీ యు నాయకులు వేముల దుర్గారావు, బూరుగ వెంకటేశ్వర్లు, రాజధాని సి ఐ టీ యు నాయకులు యం రవి, మంగళగిరి సి ఐ టీ యు నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య, తాడేపల్లి మండల సి ఐ టీ యు నాయకులు దొంతి రెడ్డి వెంకట రెడ్డి, పల్లె కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



**ఒకటి రెండ్రోజులలో కార్మికుల అనుకూల ప్రకటన.**

మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల కు అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేస్తుందని, పట్టణభివృద్ధి పుర పరిపాలన శాఖ జాయింట్ డైరెక్టర్ మూర్తి, అసిస్టెంట్ డైరెక్టర్ వెంకట్రామయ్య లు ధర్నా కు వెళు న్న కార్మికుల వద్దకు వచ్చి చెప్పారు. ప్రస్తుతం మున్సిపల్ శాఖ మంత్రి, సంబంధిత అధికారులు ఢిల్లీ వెళ్లారని, కార్మికుల శ్రమ వలన స్వచ్ఛ అవార్డు వచ్చిందని తెలిపారు.ఒకటి రెండ్రోజులలో జీతాల పెంపు ప్రకటన వస్తుందన్నారు.

# డీ.సీ.పల్లి పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి.విశ్వశ్రీ



అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో : పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి.విశ్వశ్రీ ఐ.ఏ.ఎస్ గురువారం డీ.సీ.పల్లి పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించి, పొగాకు వేలం ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పొగాకు కంపెనీ ప్రతినిధులు తో మాట్లాడుతూ అన్ని పొగాకు గ్రేడ్లకు మంచి ధరలకు కొనుగోలు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేసి రైతుల సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. రైతు సంఘం నాయకులు రైతులు మాట్లాడుతూ, అధిక పొగాకు పంటకు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా అనుమతి ఇవ్వాలని మరియు ఎరువులు సరైన సమయంలో అందజేయాలని,పొగాకు పంటకి ఇన్సూరెన్స్ వచ్చేలా చేయాలని అడిగారు. బి.విశ్వశ్రీ మాట్లాడుతూ వీలైనంత తొందరగా అధికంగా పండించిన పొగాకు అమ్మకాలకు సంబంధించి అనుమతి వస్తుందని. అన్ని వేలం కేంద్రాల రైతులతో, నాయకులతో మాట్లాడి ఎరువుల సరఫరాకు సంబంధించి సరైన నిర్ణయం తీసుకుంటారని తెలియజేశారు. రైతులను 2025-26 పంట కాలానికి సంబంధించి పొగాకు బోర్డు నిర్ణయించిన పరిమితికి లోబడి పొగాకు పంట వెయ్యాలని, ఇచ్చిన పరిమాణము మేరకే పొగాకు పంట పండించాలని,అధిక ధరలకు బ్యారన్ కౌలు మరియు భూమిని కౌలుకు తీసుకోవద్దని వీలైనంత వరకు రైతులు ఖర్చులు తగ్గించుకోవాలని మరియు అధిక పొగాకు పంట పండించడం వలన డిమాండ్ తగ్గి సరైన ధరలు రాకపోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అక్షన్స్ కె.వి.రామాంజనేయులు, ఒంగోలు రీజనల్ మేనేజర్, ఎస్.రామారావు మరియు పొగాకు బోర్డు సూపర్డెంట్ జి.రాజశేఖర్ మరియు పొగాకు బోర్డు సిబ్బంది, కంపెనీ ప్రతినిధులు రైతు సంఘం నాయకులు గాలి నరసప్పనాయుడు, ఆరికట్ల జనార్ధన్ నాయుడు మరియు రైతులు పాల్గొన్నారు.

# మంత్రి లోకేష్ ని కలిసిన గుంటూరు జిల్లా బిజెపి నాయకులు



అక్షర విజేత ఉండవల్లి:
భారతీయ జనతా పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు ఆధ్వర్యంలో మంగళగిరి శాసనసభ్యులు ఐటి మరియు విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ ని కలిసి వారితో అనేక విషయాలు చర్చించడం జరిగినది మంత్రి నారా లోకేష్ అన్ని విషయాల పట్ల సానుకూలంగా స్పందించారు.. మంత్రి నారా లోకేష్ ను కలిసిన వారిలో గుంటూరు జిల్లా బిజెపి ఓబీసీ అధ్యక్షులు తుల్లిమిల్లి రామకృష్ణ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చుండూరు ఉమామహేశ్వరరావు జిల్లా ఉపాధ్యక్షులు అమ్మయ్య చౌదరి మంగళగిరి నియోజకవర్గ కన్వీనర్ పంచుమర్తి ప్రసాద్, తెనాలి నియోజకవర్గ కన్వీనర్ వాసుదేవ నాయుడు, తెనాలి రూరల్ మండల అధ్యక్షులు నందకిషోర్, సీనియర్ నాయకులు బజరంగదళ్ రామకృష్ణ, మంగళగిరి రూరల్ మాజీ మండల అధ్యక్షులు వాసా శ్రీనివాసరావు, యువ మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ జీవి రెడ్డి, యువ మోర్చా రాష్ట్ర నాయకులు శ్యాం కుమార్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మనబోయిన రాజేంద్రప్రసాద్ తదితరులు కలిశారు.

# రుద్రకోటలో బుల్లెట్ బాయ్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

కావలి, యువత స్వచ్ఛందంగా రక్తదానం చేయడం హర్షణీయం అని ఆర్టీవో వై సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రుద్రకోట గ్రామంలో, స్వర్గీయ దేవళ్ళ రమణయ్య జ్ఞాపకార్థం బుల్లెట్ బాయ్స్ యూత్ రక్తదాన శిబిరం నిర్వహించారు. కావలి రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యులు బెజవాడ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరాన్ని ఆర్టీవో వై సుధాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు, వివిధ ఆపరేషన్లు, ప్రసవాల సమయంలో సరైన గ్రూప్ రక్తం రక్తకేంద్రాలలో సిద్ధంగా ఉంటే, సకాలంలో రక్తం ఎక్కించి ప్రాణాలు కాపాడవచ్చని అన్నారు. అందువలన రక్తకేంద్రాలు ఎల్లప్పుడూ నిండుగా ఉండాలంటే యువకులు ముందుకువచ్చి రక్తదానం చేయాలని ఆయన వివరించారు. అనంతరం ఆర్టీవో వై సుధాకర్ రెడ్డితో పాటు మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్లు ఆర్ సుందర్ రావు, లక్ష్మిబాయి రక్తదాతలకు ప్రశంసాపత్రాలుఅందజేశారు. 31 మంది రక్తదానం చేసిన ఈ కార్యక్రమంలో రుద్రకోట బుల్లెట్ బాయ్స్ యూత్ గండికోట లీలా శంకర్, దేవళ్ళ చిన్న బాబు, ఉప్పు నారాయణ,గండికోట హరీష్ ,గండికోట శివకృష్ణ ,దేవళ్ళ హరి ,రాయని రామకృష్ణ ,రాయని బాలకృష్ణ , గండికోట కళ్యాణ్ , చల్లా సుబ్బు, బత్తుల కిరణ్ , దేవళ్ళ బాల ప్రసాద్ ,ఉప్పు కల్యాణ్ మరియు రుద్రకోట గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మోసగాడు అంబటి వేళాంగిణి

# రాజు లీలాలు..



## ఉద్యోగాల పేరుతో సుమారు 2 కోట్ల కు టోకరా-ఎయిమ్స్ లో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ 12 లక్షలకు టోపీ

## మంగళగిరి రూరల్ పోలీసులను అశ్రయించిన బాధితులు-కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న రూరల్ పోలీసులు

## వేళాంగిణి రాజుపై నేటికి 6 చీటింగ్ కేసులు-వెలుగులోకి రాని మోసాలు ఎన్నో?



అక్షర విజేత మంగళగిరి:

నిరుద్యోగుల అశలను అవకాశంగా మలుచుకుని, ప్రభుత్వ కార్యాలయాలో ఉద్యోగాలు ఇప్పిస్తాను అంటూ అమాయకుల వద్ద భారీ ఎత్తున్న డబ్బులు తీసుకుని నమ్మించి మోసగించటమే పనిగా పెట్టుకున్నాడు ఓ మోసగాడు. మాటల గారడీతో 2017 నుండి ఉద్యోగాలు ఇప్పిస్తాను అంటూ బారీగా డబ్బులు తీసుకుని నిరుద్యోగులను మోసగించటం పరిపాటిగా మారింది. మోసగాడిపై ఇప్పటికే 6 చీటింగ్ కేసులు నమోదు కాగా, సుమారు రెండు కోట్ల రూపాయలు మేర బాధితులు ఆర్ధికంగా,మోసపోయారు.మంగళగిరి మండలం యర్రబాలెం గ్రామానికి చెందిన అంబటి వేళాంగిణి రాజు మోసాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఉద్యోగాలు పేరుతో మోసాలకు పాల్పడుతున్న వరుసగా కేసులు నమోదు అవుతున్న అతని మోసాలకు మాత్రం అమాయకంగా బాధితులు బలి అవుతునే ఉన్నారు.మంగళగిరి ఎయిమ్స్ ఉద్యోగాలు ఇప్పిస్తానని మాయ మాటలు చెప్పి మంగళగిరి, తాడేపల్లికి చెందిన 6గురి వద్ద 12 లక్షల రూపాయలు తీసుకుని ముఖ్యమంత్రి కార్యాలయ సిపార్స్ లేఖలు, ఎయిమ్స్ లో ఉద్యోగం పేరుతో అపాయింట్మెంట్ నకిలీ పత్రాలను సృష్టించి బాధితులకు వేళాంగిణి రాజు ఇచ్చాడు. అతని వలన మోసపోయామని గ్రహించిన బాధితులు లబోదిబో మంటూ మంగళగిరి రూరల్ పోలీసులను అశ్రయించారు.

**ఆగని వేళాంగిణి రాజు మోసాలు....**

2017 నుండి వేళాంగిణి రాజు మోసాల పరంపరా నేటికి కోనసాగుతునే ఉంది. 2017లో పెద్దవడ్లపూడి గ్రామానికి చెందిన




అతని బంధవులకు టీచర్ ఉద్యోగం ఇప్పిస్తానని 72 లక్షలకు టోకరా వేశాడు. అచార్య నాగార్జున యూనివర్శటీలో ఉద్యోగం ఇప్పిస్తానని నిడమర్రు గ్రామానికి చెందిన మహిళ వద్ద 12 లక్షల రూపాయలు తీసుకుని మోసగించాడు. యర్రబాలెం గ్రామానికి చెందిన ఓ యువకుడిని మోసగించి 25 లక్షలకు టోపి పెట్టాడు.ట్రాప్ చేసి ఇద్దరూ కానిస్టేబులను ఇరికించాడు.

మోసగాడైన వేళాంగిణి రాజు గతంలో మంగళగిరి రూరల్ స్టేషన్ కు చెందిన ఇద్దరూ కానిస్టేబుళ్లను ట్రాఫ్ చేసి ఇరికించడనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. చీటింగ్ కేసులలో మంగళగిరి కోర్టుకు వస్తూ, రూరల్ కోర్టు కానిస్టేబుల్ తో నమ్మికగా ఉంటూ అన్న లాయర్ కు డబ్బులు నీవు ఇవ్వు, నేను నీకు ఫోన్ పే చేస్తాను అని చెప్పి పలుమార్లు లాయర్ ఫీజులు కానిస్టేబుల్ ద్వార అందింపచేసేవాడు. కానిస్టేబుల్ కు వేళాంగిణి రాజు ఫోన్ పే చేసేవాడు.. వేళాంగిణి రాజు మాటలు నమ్మిన కోర్టు కానిస్టేబుల్ లాయర్ కు తన వద్ద ఉన్న డబ్బులు ఇస్తూ ఉండేవాడు. వేళాంగిణి రాజు ఫోన్ పే నుండి కానిస్టేబుల్ కు డబ్బులు పంపేవాడు. ఆదే విధంగా రూరల్ సర్కిల్ కార్యాలయంలో పని చేసే కానిస్టేబుల్ తో సన్నిహితంగా ఉంటూ ఫోన్ పే కు డబ్బులు కోట్టేవాడు. వేళాంగిణి రాజు పై ఉన్న విశాఖపట్నం చీటింగ్ కేసు వారెంట్ విషయంలో కానిస్టేబుల్ ఇరువురు సహకరించలేదని వేళాంగిణి రాజు ఎస్పీకి ఫిర్యాదు చేశాడు. కానిస్టేబుళ్లకు ఫోన్ పే ద్వార పంపిన ఆధారాలను చూపటంతో కానిస్టేబుళ్లను సస్పెండ్ చేసి విచారణకు అప్పట్లో ఆదేశించారు. వేళాంగిణి రాజు నమ్మించి మోసం చేశాడని బాధిత కానిస్టేబుళ్ల అప్పట్లో లబోదిబో మన్నారు.

**అంబటి వేళాంగిణి రాజు పై ఇప్పటికే 6 చీటింగ్ కేసులు నమోదు కాగా, వెలుగులోకి రాని మోసాలు ఎన్నో?**

వేళాంగిణి రాజు మోసాలపై ప్రత్యేక దృష్టిసారించిన రూరల్ పోలీసులు మంగళగిరి రూరల్ సిఐ వై శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళగిరి రూరల్ ఎస్ఐ వెంకటేశ్వర్లు వేళాంగిణి రాజు మోసాలపై ప్రత్యేక దృష్టి సారించారు. మంగళగిరి రూరల్ పోలీసులు సమగ్ర దర్యాప్తు దిశగా అడుగులు వేస్తున్నారు.

# దేశంలోని ఆర్థిక, పారిశ్రామిక వ్యవస్థలను గుజరాత్ పెట్టుబడి దారులకు దోచుపెడుతున్న మోడీ ప్రభుత్వం

## అదానీతో కుదుర్చుకున్న సోలార్ ఒప్పందాన్ని రద్దు చేయాలి-స్మార్ట్ మీటర్ల ఏర్పాట్లు ఉపసంహరించుకోవాలి

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్

అక్షర విజేత తాడేపల్లి:

దేశంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆర్థిక,పారిశ్రామిక వ్యవస్థలను గుజరాత్ పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు
జంగాల అజయ్ కుమార్ విమర్శించారు.గురువారం తాడేపల్లి సిపిఐ పార్టీ కార్యాలయంలో (నీలం రాజశేఖర్ రెడ్డి భవన్లో) సిపిఐ తాడేపల్లి ప్రాంత ద్వితీయ మహాసభ తాడేపల్లి ప్రాంత సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. ముందుగా సిపిఐ సీనియర్ నాయకులు గుంటక సాంబిరెడ్డి సిపిఐ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రజా నాట్య మండలి కళాకారులు ఆరేటి రామారావు, దేవరకొండ శ్రీనివాస్ విప్లవ గీతాలతో మహాసభ ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్, మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల చేపట్టిన అనేక ఉద్యమాలను కార్యక్రమాలను సమీక్షించడం జరిగిందని అన్నారు.భవిష్యత్ కార్యక్రమాలను కర్తవ్యాలను తీర్మానించడం జరిగిందని తెలిపారు.దేశంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆడిన మాట తప్పి ప్రజలను తీవ్రమైన వంచనకు గురి చేసిందని మండిపడ్డారు.మోడీ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని ధరలు తగ్గిస్తామని చెప్పి మాట తప్పారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ భారాలు మోపుతోందని ఆరోపించారు.రాష్ట్రంలో విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరిట ఇప్పటికే 15,485 కోట్ల భారం ప్రజలపై పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. గృహ వినియోగదారులకు బలవంతంగా స్మార్ట్ మీటర్లు అమర్చేందుకుకుట్రపూరితంగా వ్యవహరిస్తుందనిమండిపడ్డారు.గత ప్రభుత్వం అదానీతో కుదుర్చుకున్న సోలార్ విద్యుత్ ఒప్పందాలను కూడా రద్దు చేయకుండా మరింత భారం మోపుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.గతంలో ఎన్నికల ముందు చంద్రబాబు ,పవన్ కళ్యాణ్, నారా లోకేష్,విద్యుత్ చార్జీల పెంపును స్మార్ట్ మీటర్ల అమలను తీవ్రంగా వ్యతిరేకించారని అవసరమైతే వాటిని పగలగొట్టాలని కూడా పిలుపునిచ్చారని గుర్తు చేశారు.కానీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు ఏడాదిలోనే నాలుగుసార్లు విద్యుత్ చార్జీలు పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలు వెంటనే తగ్గించాలని ,
స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని అదానీతో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్నటువంటి కమ్యూనిస్టు పార్టీలన్నీ వాటి అనుబంధ సంఘాలైన ప్రజా సంఘాలన్నీ ఒక్క తాటిపైకి వచ్చి పోరాటం చేయవలసిన అవసరం ఉందని అన్నారు.రానున్న కాలంలో అనేక ఉద్యమాలతో సిపిఐ పార్టీ ముందుకు వెళుతుందని అన్నారు.సిపిఐ మంగళగిరి
నియోజకవర్గ కార్యదర్శి చిన్ని
తిరుపతయ్య మాట్లాడుతూ సిపిఐ అనేక పోరాటాలు ఈ తాడేపల్లి ప్రాంతంలో నిర్వహించిందని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాద విధానం ఆర్ఎస్ఎస్ విధానాలు అవలంబిస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు. కూటమి ప్రభుత్వం పేదలకు పట్టణాల్లో నగరాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు చొప్పున స్థలం ఇచ్చి ఐదు లక్షలు ఇళు ్ళ కట్టుకోవడానికి ఇవ్వాలని అన్నారు.సిపిఐ తాడేపల్లి ప్రాంత కార్యదర్శి కంచర్ల కాశయ్య మాట్లాడుతూ తాడేపల్లి ప్రాంతంలో సిపిఐ ప్రజల పక్షాన అనేక పోరాటాలు నిర్వహించిందని పేర్కొన్నారు. ఇకముందు భవిష్యత్తులో ప్రజల పక్షాన పోరాటాలు ఉద్యమాలతో ముందుకు వెళ్తామని అన్నారు.













ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు మెడ హనుమంతరావు,మంగళగిరి పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్,మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు,తాడేపల్లి సిపిఐ ప్రాంత సహాయ కార్యదర్శి ముసునూరు సుహాస్,సీనియర్ నాయకులు గుంటక సాంబిరెడ్డి,మానికొండ డాంగే, బత్తూరి మోహన్రావు,తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ తాడేపల్లి ప్రాంత నూతన కమిటీ ఎన్నిక

సిపిఐ తాడేపల్లి ప్రాంత ద్వితీయ మహాసభ గురువారం జరిగింది. ఈ మహాసభలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. సిపిఐ తాడేపల్లి ప్రాంత కార్యదర్శిగా కంచర్ల కాశయ్య, సహాయ కార్యదర్శులుగా తుడిమెల్ల వెంకటయ్య, ముసునూరు సుహాస్,కమిటీ సభ్యులుగా మానికొండ డాంగే, గుంటక సాంబిరెడ్డి,శీలం శ్యామ్,మునగాల రామారావు,షేక్ బాషా,గుద్దంటి శివ,గౌరీ, ఎన్నుకోవడం జరిగింది.

# ప్రజా శ్రేయస్సు కోరే భోళా శంకరుడు రాంజీ.

-రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్య చౌదరి.





కడియం, నిత్యం ప్రజల మధ్య తిరుగుతూ ఆపదలో.. కష్టంలో ఉన్నవారికి నేనున్నానంటూ వరాలిచ్చే బోళా శంకరుడు రాంజీ అని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్య చౌదరి అన్నారు. కడియం మండలం కడియపులంక గ్రామ సర్పంచ్ పాఠం శెట్టి వెంకట రామారావు (రాంజీ) పుట్టినరోజు వేడుకలను గ్రామ ప్రజల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గోరంట్ల పాల్గొని రాంజీ ఏర్పాటు చేసిన నూతన వస్త్రాలను 8 వందల మంది మహిళలకు పుట్టినరోజు వేడుకల్లో పంపిణీ చేశారు. అనంతరం జాతీయ రహదారి ప్రక్కన ఏర్పాటు చేసిన రాంజీ క్యాంపు కార్యాలయాన్ని ఎమ్మెల్యే గోరంట్ల ప్రారంభించారు. నియోజకవర్గ సాయి అధినాయకులు రాంజీకి పుట్టినరోజును పురస్కరించుకొని శాంతికి చిన్హమైనా మొక్కలను ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ ప్రజా నాయకునిగా ఎదగాలంటే ఓర్పు సహనం ఉండాలని ప్రజా పాలనలో ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా వాటిని ఎదుర్కొనే శక్తి ఉండాలని వీటి అన్నిటిని తన సమర్ధతతో ఎదుర్కొనే లక్షణాలు రాంజీ వద్ద పుష్కలంగా ఉన్నాయని కొనియాడారు. అనంతరం అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేకును కట్ చేసి ఆనందాలను పంచుకున్నారు.

# స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్సీ శ్రీకాంత్



కుప్పం
కుప్పం నియోజకవర్గ యువ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కుప్పం ముద్దుబిడ్డ, రాష్ట్ర అభివృద్ధి ప్రదాత, రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో కుప్పం మునిసిపాలిటీ పరిధిలో ఎన్టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను మరింత అభివృద్ధి చేసేందుకు రూ. 22 కోట్లతో అభివృద్ధి కార్యక్రమానికి గురువారం భూమి పూజ చేసి, కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డా.కంచర్ల శ్రీకాంత్ ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, యువ క్రీడాకారులతో కలిసి పాల్గొన్నారు. కుప్పం ప్రజలను తన బిడ్డల్లా భావించి అనునిత్యం కుప్పం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో కలిసి కుప్పం అభివృద్ధిలో భాగస్వాములు కావడం మా పూర్వజన్మ సుకృతమని ఎమ్మెల్సీ అన్నారు. కుప్పం 2024 ముందు.. 24 తరువాత ఐదేళ్లలో అభివృద్ధి చేసి అభివృద్ధిలో కుప్పాన్ని ఆదర్శంగా నిలిపేందుకు సీఎం శ్రమిస్తున్నారు. ఆయన కృషిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ఆయనకు మనము చేసే మేలు ఇంతకంటే ఏముంటుందని అన్నారు.

# శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర ఫర్టిలైజర్స్ షాపును తనిఖీ చేసిన సెంట్రల్ స్క్వాడ్ అధికారులు



గుడ్లూరు,
మండల కేంద్రమైన గుడ్లూరులో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర ఫెర్టిలైజర్స్ షాపును గురువారం సెంట్రల్ స్క్వాడ్ అధికారులు తనికీలు నిర్వహించారు. ఈ తనికిలో భాగంగా ఎరువులు, పురుగులు మందులు మరియు విత్తనాలకు సంబంధించిన ఇన్వాయిస్, బిల్లు బుక్, స్టాక్ రిజిస్టర్స్ పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా అన్ని తప్పనిసరిగా ఉండాలి, నిబంధనలు అతిక్రమించినయడల చట్టపరమైన చర్యలు తీసుకోబడును మరియు అనుమతులు లేని ఏమైనా అమ్మినయడల అనుమతులు రద్దుచేయబడునుఅని హెచ్చరించారు. ఈ తనికిలో అధికారులు సి.హెచ్. రవికుమార్, డి ఏ ఓ ఆఫీస్ నుంచి ఎన్. రాఘవరావు, నెల్లూరు ఏ డి ఏ నర్సోజీరావు పాల్గొన్నారు.

# కావలి పట్టణంలో సుపరిపాలనలో తొలి అడుగు

**- కార్యక్రమంలో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి**



కావలి,
సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ,కావలి పట్టణం ముసునూరులోని 15, 16 వార్డుల లోని 121వ బూత్ లో పర్యటించారు. వార్డులోని ఇంటింటికీ వెళ్లి ప్రజలను సమస్యలు అడిగితెలుసుకున్నారు. వివరాలను మై టీడీపీ యాప్‌లో అప్ లోడ్ చేసి వారితో సెల్ఫీ దిగారు.కరపత్రాలు అందచేసి ప్రభుత్వం అమలు చేస్తున్న, అమలు చేయబోయే పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలు చాలా ప్రశాంతంగా ఉన్నారని, సత్వరం సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనతో మంత్రి నారా లోకేష్ సూచనలతో జరుగుతున్న ఈ కార్యక్రమంలో సామాన్య కార్యకర్త నుండి ముఖ్యమంత్రి వరకు ప్రతి ఒక్కరూ ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందని, సమస్యల సత్వర పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని, అందుకే ఇది మంచి ప్రభుత్వమని, ప్రజల ప్రభుత్వం అని అన్నారు. ప్రజలకు ఏం కావాలో వారి ఆలోచనలకు తగ్గట్టుగా పనులు చేయడం జరుగుతోందన్నారు.



అర్హులకు సమయానికి ఎన్టీఆర్ భరోసా అందుతోందని, ఇటీవల విద్యార్థులకు తల్లికి వందనం డబ్బులు అందాయని, త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ ప్రారంభం కాబోతోందన్నారు. వీటితో పాటు మరిన్ని సంక్షేమ పథకాలు త్వరలోప్రారంభమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టీడీపీ అధ్యక్షులుగుత్తికొండ కిషోర్ బాబు,ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు,గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, క్లస్టర్ ఇంచార్జి తిరివీధి ప్రసాద్,యూనిట్ ఇంచార్జిలు,బూత్ కన్వీనర్లు, కేఎస్ఎస్ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వైసిపి కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అన్న రాంబాబు

తర్లుపాడు
మండలంలోని కలుజలపాడు పంచాయతీలో ఇటీవవల కాలంలో అనరోగ్య గానికి స్వగృహములో విశ్రాంతి తీసుకుంటున్న మౌలాలిని గురువారం మార్కాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు అన్నా వెంకట్ రాంబాబు పరామర్శించారు వీరి వెంట జిల్లా కౌన్సిల్ సభ్యులు సూరెడ్డి రామసుబ్బారెడ్డి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మురారి వెంకటేశ్వర్లు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు ఎక్కంటి రామిరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు మంద కొండారెడ్డి లక్ష్మయ్య తదితర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఐఐటీ విద్యార్థి వెంకటరాజుకు మొబైల్ బహుకరణ



ఆలమూరు,
జేఈఈ ప్రవేశ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభను కనబర్చి దేశ ఆర్థిక రాజధాని ముంబైలోని ఐఐటి కళాశాలలో సీటు సాధించిన తోట మోహన్ నాగ వీర వెంకటరాజుకు మొబైల్ బహుకరణ జరిగింది. గ్రామానికి చెందిన వ్యాపారవేత్త, మదర్ యూత్ అధ్యక్షులు సూరపురెడ్డి సతీష్ గురువారం విద్యార్థి ప్రతిభకు మెచ్చి సుమారు రూ 20 వేలు విలువైన ఆండ్రాయిడ్ ఫోన్ ను అందజేసారు. ప్రతిష్టాత్మక ఐఐటీ సీటు సాధించి గ్రామానికి పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చిన వెంకటరాజును ఆయన అభినందించారు. ఈసందర్భంగా తమ కుమారుడికి మొబైల్ ను బహుకరించిన మదర్ యూత్ అధ్యక్షులు సతీష్ కు వెంకటరాజు తల్లిదండ్రులైన గ్రామ సర్పంచ్ భవానీ వెంకటేశ్వర్లు దంపతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

# శ్యామ్ మరణం బాధాకరం

**-బుర్రా.మధుసూదన్ యాదవ్**



కందుకూరు,
సామాజిక న్యాయ ఉద్యమకారుడు దండోరా పోరాట యోధుడు బహుజనుల ఐక్యతను బలంగా కాంక్షించినవాడు సూరపోగు. శ్యామ్ మరణం భాధాకరం అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. ఆయన మృతి దళిత బడుగు బలహీన వర్గాల ప్రజలకే కాకుండా ప్రజాస్వామ్యం కాంక్షించే వర్గాలకు కూడా తీరని లోటు అని ఆయన అన్నారు. ఆదిఆంధ్ర కాలనీలో శ్యామ్ స్వగృహములో ఆయన పార్థీవ దేహాన్ని సందర్శించి అశృనివాళి అర్పించారు. ఆ భగవంతుడు శ్యామ్ ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆయన విడిచి వెళ్లిన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బుర్రామధుసూదన్ యాదవ్ తోపాటు షేక్ రఫీ, గణేశం గంగిరెడ్డి,ముప్పవరపు కిషోర్, ఎరమాల.
నాగభూషణం,రేణమాల అయ్యన్న,ఉచ్చులూరి.రవీంద్ర, కానాల.ప్రసాదు,షేక్.బికారి,రేణమాల మహేశ్వరరావు, సూరపోగు రాజశేఖర్ తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు



# ఆల్ సలాం కార్ వీలర్ అలైన్మెంట్ మరియు ఫోమ్ వాటర్ వాష్ సర్వీస్ ను ప్రారంభించిన ఎం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు,
కందుకూరు పట్టణంలోని ఓవీ రోడ్ లో నూతనంగా నిర్మించిన ఆల్ సలాం కార్ వీలర్ మరియు ఫోమ్ వాటర్ సర్వీసింగ్ సెంటర్ నిర్వాహకులు సయ్యద్ జాకీర్ ఆహ్వానం మేరకు ను కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు గురువారం ఉదయం ప్రారంభించారు.ముందుగా సర్వీసింగ్ సెంటర్ ఓపెనింగ్ విచ్చేసిన ఇంటూరి నాగేశ్వరరావుకి నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కస్టమర్లకు నాణ్యమైన సర్వీస్ అందించాలని సూచించారు. మీరు ప్రారంభించిన ఈ వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, తలతోటి మస్తాన్, రూబీ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు..

# పేదలను ధనవంతులను చేయడమే ప్రభుత్వ ధ్యేయం

**- కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి**









కావలి,
పేదలను ధనవంతులను చేయడమే ప్రభుత్వ ధ్యేయమని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు.గురువారం కావలి పట్టణం కచ్చేరిమిట్టలోని "మీకోసం స్వచ్ఛంద సంస్థ" ఆధ్వర్యంలోని "బ్లెస్డ్ హెూమ్" మొదటి వార్షికోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కు సంస్థ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు.చిన్నారులు ప్రదర్శించిన నాటకం ఎమ్మెల్యేను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థ పేద ప్రజలకు ఎంతగానో సహాయ సహకారాలు అందిస్తుందని కొనియాడారు. కావలి నియోజకవర్గంలోని 9700 మంది పేదలను ఆర్థికంగా బాగా స్థిరపడిన పలువురు దత్తత తీసుకొని వారికి సహకారం అందిస్తూ బంగారు కుటుంబాలుగా మార్చే బృహత్తరా కార్యక్రమం చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పేదలకు తన సంస్థ ద్వారా పలు విధాలుగా సహాయం అందజేస్తున్న సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు "రాయపాటి దిలీప్ కుమార్' ను ఈ సందర్భంగా అభినందించారు. సంస్థ ఆధ్వర్యంలో ముందు ముందు మరెన్నో కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు దిలీప్ కుమార్ రాయపాటి, కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, పోట్లూరి శ్రీనివాసులు, తిరివీధి ప్రసాద్, సంస్థ ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

# రహదారులపై భద్రతతో ప్రయాణించండి.

**- సీఐ విద్యాసాగర్, ఎస్సై నరేష్.**

ఆలమూరు, రహదారులపై ప్రయాణించే ప్రతి వాహనదారుడు భద్రతతో ప్రయాణించాలని రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్, ఆలమూరు ఎస్సై ఎన్ నరేష్ పేర్కొన్నారు. ఆలమూరు మండలం జొన్నాడ నుండి మడికి వరకు 216వ నెంబర్ జాతీయ రహదారిపై ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాలలో పోలీస్ చిత్రపటంతో కూడిన కటౌట్ సూచికలను ఏర్పాటు చేశారు. జాతీయ రహదారిపై నిత్యం గస్తీ ఉంటుందని, వేగం కంటే ప్రాణం ముఖ్యమని నిర్ణీత వేగంతోనే రహదారిపై ప్రతి వాహనదారుడు ప్రయాణించాలని అన్నారు. హద్దులు దాటి ప్రవర్తిస్తే జరిమాణాలు తప్పవని హెచ్చరించారు. అలాగే గ్రామ ముఖ్య కూడల్లో అధికారులు నిర్ణయించిన వేగంతోనే ప్రయాణించాలని అన్నారు. జాతీయ రహదారిపై 'యూ"టర్న్ తీసుకునే సమయంలో ఇరువైపు మార్గాలపై వచ్చే వాహనాలను పరిశీలించిన పిమ్మటే "యూ"టర్న్ తీసుకోవాలని తెలిపారు.



# పాలనలో కూటమి విఫలం - బుర్రా

## -సీఎం చేసిన దగాను ఇంటింటికి వెళ్లి వివరించాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం

గుడ్లూరు,
సుపరిపాలనలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని కందుకూరు నియోజకవర్గం వైయస్ఆర్సీపీ ఇంచార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు..ఎన్నికల సమయలో అనేక హామీలిచ్చి, అధికారంలోకి వచ్చాక ప్రజలను సీఎం చంద్రబాబు మోసం చేసారని విమర్శించారు.. గుడ్లూరు లోని స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ (రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో%%, చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ)కార్యక్రమంపై గుడ్లూరు మండలంలో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం ఇంచార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా “బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ “ అనే క్యూఆర్ కోడ్ ఉండే పోస్టర్లను ఆవిష్కరించారు... అనంతరం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైయస్ఆర్సీపీ కార్యకర్తలపై దాడులు ఎక్కవయ్యాయన్నారు.అక్రమ అరెస్టులతో భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారన్నారు.కూటమి ప్రభుత్వంలో ఇప్పటికే ప్రజలు మోసపోయారని, అధికార పార్టీ నాయకుల బెదిరింపులకు భయపడొద్దన్నారు..పార్టీ పూర్వవైభవం కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, అలాగే మండలంలో గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతం దిశగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఇచ్చిన మాట నిలబెట్టుకునే నేతగా ఇప్పటికి వైయస్ జగనన్న పై ప్రజల్లో ఆదరణ ఉందని అన్నారు.. నియోజకవర్గంలో 2029 ఎన్నికల్లో పార్టీ జెండా ఎగురవేసి జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రి చేసుకుందామన్నారు. చంద్రబాబు హామీలను నమ్మి ప్రజలు ఓట్లే వేస్తే ప్రజలను మోసగించారని ఆరోపించారు.అంబేద్కర్ రాజ్యాంగ కాకుండా రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ అక్రమ కేసులు పెడుతున్నారని తెలిపారు.ప్రతి ఇంటికి వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు వెళ్లి సీఎం చంద్రబాబు చేస్తున్న మోసాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఇటీవల అప్పుల భాదతో ఆత్మహత్య చేసుకున్న చెంచురెడ్డిపాలేం గ్రామానికి చెందిన నరాల. శ్రీనివాసులు రెడ్డి కుటుంబాన్ని పార్టీ తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు అదేవిదంగా వారి కుమారుడు అయినటువంటి నరాల. రాజశేఖర్ కి ఒక లక్ష రూపాయలు చెక్కును అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

# మార్కెట్ చైర్మన్‌గా అలేఖ్య

## ఆర్యవైశ్య ముద్దుబిడ్డకు అగ్రతాంబూళం.... కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఔదార్యం.



కావలి,
కావలి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గా పోతుగంటి అలేఖ్య నియమితులయ్యారు. గురువారంరాత్రి ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ ప్రకటన వెలువడగానే కావలి ఆర్యవైశ్య నాయకులు,కార్యకర్తల్లో ఆనందోత్సహాలు ఎగిసిపడ్డాయి. మిఠాయిలు తినిపించారు. ఈ ప్రకటన వెలువడగానే ఆలేఖ్య దంపతులు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని కలసి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఆమె వెంట తెదేపా పట్టణాధ్యక్షులు గుత్తికొండ కిశోర్,డా. పాదర్తి నాగరాజు రామకృష్ణ, సురేష్,గిరి,కిషోర్, రవి,రమేష్,కొండలరావు, మధు,బాల,రమణ, తదితరులున్నారు. ఆమె గతంలో కావలి పురపాలక సంఘానికి చైర్పర్సన్ గా కూడా వ్యవహరించారు. ఆమె తండ్రి, దివంగత గ్రంధి యానాదిశెట్టి పురపాలక, మార్కెట్ కమిటీలకు చైర్మన్ గా పనిచేశారు. స్థానికంగా ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆమె భర్త శ్రీకాంత్ కూడా క్రియాశీలక రాజకీయాల్లో కొనసాగుతున్నారు.

# ఇంజక్షన్ కు కావాల్సిన రూ.16 కోట్లు మంజూరుకు ప్రయత్నించాము

## - ఇంతలో ఆ పాప మృతి చెందడం బాధాకరం.
## - రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి.



కడియం, : అత్యంత అరుదైన వ్యాధితో బాధపడుతున్న డొక్కా మోహన వైద్యానికి అవసరమైన రూ. 16 కోట్లు మంజూరుకు తన వంతు ప్రయత్నాలు చేశానని ఇంతలో ఇలా మృతి చెందడం చాలా బాధాకరమని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి పేర్కొన్నారు. కడియం మండలం మాదవరాయడుపాలెం చైతన్యనగర్ లో మోహన ఇంటికి వెళ్లి తల్లితండ్రులైన ఈశ్వర్, శ్రావణిలను పరామర్శించి ఓదార్చారు. పాపను బతికించడానికి తల్లిదండ్రులు చేసిన ప్రయత్నం ఎనలేనిదన్నారు. అందుకనే తాను కూడా ప్రధానమంత్రి కార్యాలయానికి నివేదిక అందజేశానన్నారు. రాజమహేంద్రవరం వచ్చిన కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షకావత్ దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు తెలిపారు. దురదృష్టవశాత్తు ఇంతలోనే మృతి చెందడం తనను కలించి వేసిందన్నారు. మోహన్ కు రుఢా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి, జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్రలతో కలిసి ఎంపి పురందేశ్వరి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గ బిజెపి కన్వీనర్ ఆకుల శ్రీధర్, మండల బిజెపి అధ్యక్షులు బొరుసు సుబ్రహ్మణ్యం, దాసరి ముత్యం, తాలాబత్తుల భవాని, భాస్కర్, కొత్తపల్లి శివ దుర్గాప్రసాద్, బొప్పన లోవరాజు తదితరులు ఉన్నారు



# డా.రామస్వామి కుమారుడు వివాహ నలుగు కార్యక్రమంలో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే

కావలి,
కావలి పట్టణానికి చెందిన “డాక్టర్ రామస్వామి” హాస్పిటల్స్ అధినేత “డాక్టర్ మంచికంటి రామస్వామి” కుమారుడు “వెంకట సౌరవ్” వివాహ నలుగు కార్యక్రమం కావలి పట్టణంలోని వారి నివాసంలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గారు పాల్గొని నూతన వరుడును ఆశీర్వదించారు.

# హమీద్ ను హత్య చేసిన నిందితులను పట్టుకుని రిమాండ్ పంపిన పోలీసులు



కావలి,
ఈనెల 11వ తేదీ ఉదయగిరిలో హమీద్ హత్య జరిగిన విషయం తెలిసిందే...హమీద్ హత్య ఆర్థిక లావాదేవీలే కారణమని డిఎస్పి శ్రీధర్ తెలియజేశారు. గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను తెలిపారు. హత్య చేసిన వ్యక్తులు మృతుడు బావమరిదిలే కారణంఅన్నారు.నిందులైన గుంటుపల్లి మహమ్మద్ హనిఫ్ , గుంటుపల్లి మహమ్మద్ ఉమర్ లను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపుతున్నట్లు చెప్పారు. రెండు సంవత్సరాలగా ఓ ఫంక్షన్ హాల్ భాగస్వాములు విషయం కోర్టులో జరుకుతుందని చెప్పారు. నిందితులను పట్టుకున్న ఉదయగిరి సీఐ, ఎస్ఐ వారి సిబ్బంది ని అభినందించారు.

# ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో డిప్లొమా తరగతులకు శుభారంభం

## పూజా కార్యక్రమాలతో మొదటి సంవత్సరం క్లాసులు ప్రారంభం



కందుకూరు,
ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో డిప్లొమా మొదటి సంవత్సరం తరగతులు గురువారం పూజా కార్యక్రమాల నడుమ ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో కారస్పాండెంట్ డా. కె. విజయ్ శ్రీనివాస్, ఇంజినీరింగ్ ప్రిన్సిపాల్ డా. చదలవాడ రవికుమార్, డిప్లొమా ప్రిన్సిపాల్ వరపర్ల హరి బాబు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడిన డా. విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, “డిప్లొమా విద్యతో విద్యార్థులు తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతో నైపుణ్యాలను కలిగి ఉద్యోగ అవకాశాలను పొందగలుగుతారు. ప్రాక్టికల్ నైపుణ్యాలకు మా కళాశాలలో అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. పరిశ్రమలతో అనుబంధంతో విద్యార్థులకు ట్రైనింగ్, ప్లేస్‌మెంట్ అవకాశాలు కల్పిస్తున్నాం” అని తెలిపారు.అలాగే, ఈ ఏడాది 100 శాతం అడ్మిషన్లతో మా కళాశాలను విశ్వసించి తమ పిల్లలను అప్పగించిన తల్లిదండ్రులకు, విద్యార్థులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.డా. చదలవాడ రవికుమార్ మాట్లాడుతూ, “ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల నాణ్యమైన బోధనతో విద్యార్థులను పరిశ్రమలకు తగినవారిగా తీర్చిదిద్దుతోంది. కమ్యూనికేషన్ స్కిల్స్, లైఫ్ స్కిల్స్, టెక్నికల్ శిక్షణతో విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలుస్తున్నాం” అని పేర్కొన్నారు.వరపర్ల హరి బాబు మాట్లాడుతూ, “డిప్లొమా అనేది కేవలం సాధారణ కోర్సు కాదు. జీవితానికి దారి చూపించే శిక్షణా మార్గం. విద్యార్థులు ఈ అవకాశాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలి” అని సూచించారు.ఈ కార్యక్రమంలో అకాడెమిక్ ఇన్‌ఛార్జ్ షేక్ నాగుల మీరావలి, ఏవో దాసరి కొండల రావు, విభాగాధిపతులైన డా. కె. పావని, డా. షేక్ సురియా, డా. కె. సుబ్బా రెడ్డి, డా. గద్దె సురేష్, డా. కె. సింగయ్య, డా. రాఘవ శర్మ, డా. మీరా షరీఫ్ షేక్, డా. మోహన రావు, మాలకొండ రాయుడు మరియు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.
కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అందరికి భోజన విందు ఏర్పాటు చేశారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వాటర్ కూలింగ్ క్యాన్స్,విద్యా సామాగ్రి పంపిణీ




కందుకూరు,
చేయి చేయి కలుపుదాం ఆపదలో ఉన్న వారిని ఆదుకుందాం అనే నినాదంతో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి ఆధ్వర్యంలో సొసైటీ సభ్యుల సహకారంతో కందుకూరులోని ప్రశాంతినగర్ ప్రభుత్వ పాఠశాలకు కూలింగ్ వాటర్ క్యాన్ ను అందజేయడం జరిగింది.మరియు బృందావనం కాలనీలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కూలింగ్ వాటర్ క్యాన్,పలకలు,నోటు పుస్తకములు,బోధనా సామాగ్రిని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గుర్రం అల్లూరయ్య గారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ ద్వారా ఎన్నో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వారికి అవసరమైన విద్యాసామాగ్రిని వారి సంస్థ ద్వారా అందిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ఎంతో తోడ్పడుతున్నారని,ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు కూలింగ్ వాటర్ క్యాన్లు, విద్యా సామాగ్రిని అందజేయటం ఎంతో మంచి కార్యక్రమం అని అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవా రత్న రవ్వా శ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్ రవ్వాఅరుణ,ఉపాధ్యాయురాలు ఇందిరా రాణి,స్వప్న, కోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఆలమూరు శాఖా గ్రంధాలయానికి టేబుల్స్, కుర్చీల అందజేత

ఆలమూరు, : ఆలమూరు శాఖ గ్రంథాలయానికి దివంగత గొడవర్తి సత్యానందం (బండబ్బు) జ్ఞాపకార్థం ఆయన కుమారుడు గొడవర్తి వెంకట నారాయణ రూ.12వేల విలువైన టేబుల్స్, కుర్చీలు అందజేశారు. ఆలమూరు శాఖ గ్రంథాలయం పై అంతస్తు నిర్మాణం పూర్తవడంతో, పాఠకుల సౌకర్యార్థం నూతన ఫర్నిచర్ ను దాత అందించినట్లు ఏఎంసి మాజీ చైర్మన్,తెదేపా నాయకుడు ఈదల నల్ల బాబు తెలిపారు. దాత వెంకటనారాయణను పలువురు అభినందించారు.



# ఉద్యోగులకు బదిలీలు సహజం

## -ఎక్కడ పని చేసినా ప్రజల మన్ననలు పొందాలి: ఎంపీడీవో వెంకటేశ్వరరావు



గుడ్లూరు, ఉద్యోగులకు బదిలీల సహజమని, ఎక్కడ పనిచేసినా ఆ ప్రాంత ప్రజల మన్ననలు పొందాలని ఎంపీడీవో వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశపు హాలులో మండలానికి వచ్చిన డిజిటల్ అసిస్టెంట్లకు ఘన స్వాగతం పలుకుతూ ఇప్పటివరకు మండలంలో డిజిటల్ అసిస్టెంట్ గా పనిచేస్తూ ఇతర మండలాలకు బదిలీపై వెళ్తున్న వారికి వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర రావు ప్రసంగించారు ఈ సందర్భంగా డిజిటల్ అసిస్టెంట్ లు తమ అనుభవాలను వ్యక్తపరిచారు. గుడ్లూరు మండలాన్నివదిలి వెళ్ళటం బాదాకరంగా ఉందని వెళ్ళక తప్పడం లేదని డిజిటల్ అసిస్టెంట్ లు పేర్కొన్నారు. అవకాశం వస్తే మరోసారి ఈ మండలానికి తప్పకుండా వస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పి డి ఓ కార్యాలయం ఏ ఓ,సిబ్బంది వెంకటేశ్వరరావు, ప్రహ్లాద, సాయి,అమ్మవారిపాలెం డిజిటల్ అసిస్టెంట్ నాగార్జున, బసిరెడ్డి పాలెం డిజిటల్ అసిస్టెంట్ సురేష్, లాటరీ డిజిటల్ అసిస్టెంట్ వెంకట్రావు, దారకానిపాడు డిజిటల్ అసిస్టెంట్ హరినాథ్, ఏలూరుపాడు డిజిటల్ అసిస్టెంట్ మహేశ్వరరావు, గుండ్లపాలెం డిజిటల్ అసిస్టెంట్ రాజేష్, మాచర్ల డిజిటల్ అసిస్టెంట్ వెంకటరామయ్య, పదకొండపాడు డిజిటల్ అసిస్టెంట్ ఏసుబాబు, పొట్లూరు డిజిటల్ అసిస్టెంట్ రామకోటయ్య, పూరేటిపల్లి డిజిటల్ అసిస్టెంట్ నారాయణ, రావూరి డిజిటల్ అసిస్టెంట్ కాదరయ్య, గుడ్లూరు వన్ డిజిటల్ అసిస్టెంట్ దత్తాత్రేయులు, గుడ్లూరు టు డిజిటల్ అసిస్టెంట్ విష్ణు, చేవూరు డిజిటల్ అసిస్టెంట్ రవితేజ తదితరులు పాల్గొన్నారు

